# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 197 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 25 - జూలై- 2025

## ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరైన సీతక్క..!



## అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత 112 మంది పైలట్ల సిక్‌లీవ్

ప్రమాదం జరిగిన తర్వాత ఎయిరిండియాలో సిక్‌లీవ్‌లు పెరిగాయన్న కేంద్రం

నాలుగు రోజుల వ్యవధిలో 112 మంది సిక్‌లీవులు తీసుకున్నట్లు వెల్లడి

పార్లమెంటుకు తెలిపిన కేంద్ర ప్రభుత్వం



అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం ఆ సంస్థకు చెందిన 100 మందికి పైగా పైలట్లు సిక్‌లీవ్ తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. మిగతా..2లో

## పాకిస్థాన్ కవ్వింపు చర్యలు.. 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్

సరిహద్దుగుండా ఆయుధాలు, మత్తు పదార్థాలు దేశంలోకి పంపించేందుకు పాక్ కుట్ర

బుధవారం రాత్రి 5 డ్రోన్లను కూల్చివేసిన భారత్

గురువారం తెల్లవారుజామున మరో డ్రోన్ కూల్చివేత



ఢిలి: పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. ఈ ఘటనలో మూడు తుపాకులు, మ్యాగజీన్లతో పాటు మిగతా..2లో

## ఢిల్లీకి చేరిన బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు

- తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్రం హోమ్ మంత్రిత్వ శాఖకు చేరింది.
- న్యాయ సలహా కోసం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్రానికి పంపారు.



హైదరాబాద్, జులై 24: తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన 42 శాతం బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు ఆర్డినెన్స్ గురువారం కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చేరింది. మిగతా..2లో

## భారీ వర్షాలు...
# అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఢిల్లీ నుంచి సీఎంవో అధికారులతో సమీక్ష
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అక్కడి నుంచే సీఎంవో అధికారులతో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని, నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు సాయం చేయడానికి అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కేటీఆర్



- తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు
- కేటీఆర్‌తో మాట్లాడి, సెల్ఫీ దిగిన ఓ యువతి ముద్దు పెట్టేందుకు ముందుకు రాగా వారించిన కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు మిగతా..2లో

## మంత్రి నారా లోకేష్‌ను ఆలింగనం చేసుకున్న పవన్ కల్యాణ్



- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు.
- మంత్రి నారా లోకేష్‌ను ఆలింగనం చేసుకుని పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు చెప్పారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విడుదల మిగతా..2లో

## ఏపీలో మరిన్ని నూతన పరిశ్రమలు..
# కేబినెట్ ఆమోదం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది.
- ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు.
- ఏపీలో మొత్తం రూ.70 వేల కోట్లు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం జులై24) ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మొత్తం రూ.70 వేల కోట్లు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో, లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి గ్రౌండ్ చేయించాలని

## మద్యం స్కామ్ వెనుక ఉన్న కుట్ర కోణాలు వెలికి తీయాలి



- జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న సిట్ పద్ధతి చూస్తే..
- కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు వైఎస్ షర్మిల.
- డిస్టలరీలు వద్ద నుంచి కమీషన్లు, బినామీలు, నగదు రవాణా తదితర అంశాలతోపాటు వైఎస్ జగన్‌కు నెలకు రూ.60కోట్లు అందేవని సిట్ అధికారులు వెల్లడించారని తెలిపారు.

విజయవాడ, జులై 24: గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని మిగతా..2లో

## యూకే-భారత్ వాణిజ్య ఒప్పందంతో
# కొత్త అధ్యాయం ప్రారంభం

- భారత్- బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు పూర్తి
- ఒప్పందంపై సంతకాలు చేసిన ప్రధానులు మోదీ, స్టార్మర్
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యంతో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోందని తెలిపారు.



ఢిల్లి: భారత్- బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో రెండు దేశాల వాణిజ్య మంత్రులు పీయూష్ గోయల్, జోనాథన్ రేనాల్డ్స్ పై సంతకాలు చేశారు. ఒప్పందంతో రెండు దేశాల మధ్య వాణిజ్యం 34బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నామని అన్నారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంతో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోందని తెలిపారు. రక్షణ, భద్రత, ఏఐ, మిగతా..2లో

## తెలంగాణలో చేపట్టిన సర్వే దేశానికి
# ఆదర్శం కావాలి




- దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు.
- ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని...
- కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

## 100శాతం రుజువు ఉంది
# తప్పించుకోలేరు
## ఈసీకి రాహుల్ వార్నింగ్?

- కర్ణాటకలోని ఓ నియోజకవర్గంలో ఎన్నికల సంఘం మోసానికి అనుమతించిందని ఆరోపణ
- 100శాతం కచ్చితమైన రుజువు ఉందని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు.




ఢిల్లి: లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఎన్నికల కమిషన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను దొంగిలిస్తోందని విమర్శించారు. కర్ణాటకలోని ఓ నియోజకవర్గంలో ఎన్నికల సంఘం మోసానికి అనుమతించిందని తమ? వద్ద 100శాతం కచ్చితమైన రుజువు ఉందని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. అయితే ఈసీ తమ నుంచి తప్పించుకోలేదని,

# అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత 112 మంది పైలట్ల సిక్‌లీవ్

గత నెల 12వ తేదీన ప్రమాదం సంభవించిన తర్వాత ఎయిరిండియాలో సిక్ లీవ్‌ల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాలుగు రోజుల వ్యవధిలో సెలవులు తీసుకున్న వారి సంఖ్య 112కు చేరుకుందని వెల్లడించింది. సిక్ లీవ్ తీసుకున్న వారిలో 51 మంది కెప్టెన్లు (పైలట్ ఇన్ కమాండ్), 61 మంది పైలట్లు (ఫస్ట్ ఆఫీసర్లు) ఉన్నారని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ లోక్‌సభకు తెలియజేశారు. 2023లో విమానయాన సంస్థలకు జారీ చేసిన నోటీసుల గురించి కూడా ఆయన లోక్‌సభకు వివరించారు. సిబ్బందికి వైద్య పరీక్షల నిర్వహించే సమయంలో మానసిక ఆరోగ్యాన్ని త్వరితగతిన అంచనా వేయడానికి అవసరమైన పద్ధతులు ఉండాలని ఆ నోటీసులలో పేర్కొన్నట్లు తెలిపారు. సమస్య తలెత్తినప్పుడు విమానయాన సిబ్బంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆఫీసర్లకు సహాయం చేయడానికి పీర్ సపోర్టు గ్రూపులను ఏర్పాటు చేయాలని ఆ సమయంలో సూచించినట్లు ఆయన తెలియజేశారు.

# పాకిస్థాన్ కవ్వింపు చర్యలు.. 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్

ఒక కిలో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది. మోథే సమీపంలో ఐదు డ్రోన్లను కూల్చిన బీఎస్ఎఫ్, మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

# మంత్రి నారా లోకేష్‌ను ఆలింగనం చేసుకున్న పవన్ కల్యాణ్

సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌ను ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు పవన్ కల్యాణ్. కేబినెట్ మీటింగ్ ముందు పవన్‌ను పిలిచి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

## హరి హర వీర మల్లు సినిమాను వీక్షించిన ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్

మరోవైపు.. విశాఖపట్నం మద్దిలపాలెంలోని కిన్నెర కామేశ్వరి థియేటర్‌లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన హరి హర వీర మల్లు సినిమాను ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ అద్భుత నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారని కొనియాడారు పీవీఎన్ మాధవ్. ప్రేక్షకులను రంజింప చేయడానికే కాకుండా ఆలోచింపచేయడానికి ఈ చిత్రం తీశారని అభివర్ణించారు. ఈ సినిమాలో మల్లయుద్ధం హైలెట్ అని... అన్నివర్గాల ప్రజలను పవన్ కల్యాణ్ మెప్పించారని చెప్పుకొచ్చారు. ఔరంగజేబు చేసిన అకృత్యాలు దాష్టికాలను ఈ చిత్రంలో బాగా చూపించారని కొనియాడారు. జిజియా పన్ను కట్టకపోతే ముస్లిమేతరులను వేధించిన తీరును బాగా చూపించారని ఉద్ఘాటించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసిన ఔరంగజేబుపై సినిమా చేయడం చాలా సాహసమని నొక్కిచెప్పారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టిన వీరుల కథలను సినిమాగా తీసినందుకు పవన్ కల్యాణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఎంతో కష్టపడి తీసిన ఈ మూవీని ప్రేక్షకులు ఆదరించాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కోరారు.

# ఢిల్లీకి చేరిన బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు

న్యాయ సలహా కోసం హోమ్ శాఖకు ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పంపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై ఇప్పటికే అడ్వకేట్ జనరల్‌తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులతో గవర్నర్ చర్చించారు. అనంతరం ఈ బిల్లును కేంద్రానికి ఆయన పంపారు. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన ఈ బిల్లు.. గత మూడు వారాలుగా గవర్నర్ వద్ద ఉన్న సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఈ బిల్లుపై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేశారు. వాటిని అడ్వకేట్ జనరల్‌తోపాటు సీనియర్ న్యాయవాదులు నివృత్తి చేశారు. అనంతరం కేంద్రానికి పంపారు. అయితే గతంలో సుప్రీంకోర్టు సైతం 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదంటూ ఇచ్చిన తీర్పును ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘించినట్లు అవుతుందా? లేదా? అంటూ గవర్నర్ అనుమానం వ్యక్తం చేశారు. అందులో భాగంగా న్యాయ సలహా కోసం కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖకు ఈ ఆర్డినెన్స్ పంపారు. ఇక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అంశంలో.. రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కొన్ని అధికారాలను కేటాయించింది. దీంతో రిజర్వేషన్లు పెంచుకునే అవకాశమున్నట్లు తెలుస్తుంది. మరో వైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా బిల్లు ఆమోదం పొందితే.. వీటిని ఎన్నికల్లో అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుంది.

# తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కేటీఆర్

తెలంగాణ భవన్‌కు వచ్చిన అభిమానులు, కార్యకర్తలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఒక మహిళా అభిమాని ఆయనతో ముచ్చటించి, సెల్ఫీ దిగింది. అనంతరం ముద్దు పెట్టడానికి ప్రయత్నించగా, కేటీఆర్ సున్నితంగా వెనక్కి తగ్గి ఆమెను వారించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది.

## తెలంగాణలో చేపట్టిన సర్వే

# దేశానికి ఆదర్శం కావాలి

ఢిల్లీ: తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మల్లికార్జున ఖర్గే. కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

# మద్యం స్కామ్ వెనుక ఉన్న కుట్ర కోణాలు వెలికి తీయాలి

మొదటి పేజి తరువాయి

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు షర్మిల. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు. కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్



చేశారు. చివరకు నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు సీఎం చంద్రబాబుకు సూచించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల కుండబద్దలు కొట్టారు.

# ఏపీలో మరిన్ని నూతన పరిశ్రమలు.. కేబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టిసారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. క్వాంటం వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి మనకు సహాయం చేసిందని గుర్తుచేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు. చివరకు వాళ్లు కూడా అప్పటిలో రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత వాళ్లను వెళ్లగొట్టారని



ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని... చివరకు వాళ్లపై అవినీతి ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా మాజీ సీఎం జగన్ చెడగొట్టారని.. అందుకనే వెళ్లి వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా మిగతా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని అన్నారు. 2024- 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీను పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై కేబినెట్ లో చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి మండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుకు క్లీన్ చిట్ ఇచ్చింది ఏక సభ్య కమిషన్. భవనాలు క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది కేబినెట్. దీనిపై ఒక స్పష్టమైన చట్టం తేవాలని భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసి ఆ తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# యూకే-భారత్ వాణిజ్య ఒప్పందంతో కొత్త అధ్యాయం ప్రారంభం

మొదటి పేజి తరువాయి

విద్య తదితర రంగాల్లో బ్రిటన్, భారత్ కొత్తపుంతలు తొక్కనుందని అభిప్రాయపడ్డారు. ఆరు బ్రిటన్ వర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని వెల్లడించారు. "పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలు ఉండే అవకాశం లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నా. ఎన్నారైలు భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అనేది కేవలం ఆట కాదు. క్రికెట్ అంటే ఓ పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యం మేం కోరుతున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నాను."



నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

"ఇరుదేశాల సంబంధాల్లో ఇది చారిత్రాత్మక రోజు. నాకు సంతోషంగా ఉంది. కొన్నేళ్ల తర్వాత ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం కేవలం ఆర్థికపరమైనదే కాదు. సహజ సమృద్ధి పథకం కూడా. అంతేకాకుండా భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, జెమ్స్-జ్యువెలరీ, సముద్ర ఆహారం, ఇంజనీరింగ్ వస్తువులకు బ్రిటన్‌లో మార్కెట్ అవకాశాలు పెరగనున్నాయి. భారత్‌కు చెందిన వ్యవసాయం, ప్రాసెసింగ్ పరిశ్రమలకు బ్రిటన్ మార్కెట్‌లో కొత్త అవకాశాలు లభించనున్నాయి. భారత్‌కు చెందిన యువత, రైతులు, జాలర్లు, ఎంఎస్ఎంఈ రంగానికి ఈ ఒప్పందం ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. మరోవైపు భారత ప్రజలు, పరిశ్రమలకు బ్రిటన్‌లో తయారయ్యే మెడికల్ పరికరాలు, ఎయిరోస్పేస్ పరికరాలు సులభంగా తక్కువ ధరకు లభించనున్నాయి." అని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్ నుంచి వెళ్లే 99శాతం ఎగుమతులపై సుంకాలు తగ్గనున్నాయి. ఫలితంగా భారతీయ వ్యాపారులకు భారీగా లబ్ధి చేకూరనుంది. అలాగే బ్రిటన్ నుంచి భారత్‌కు కార్లు, కాస్మోటిక్స్, విస్కీ వంటివి దిగుమతి కానున్నాయి. కాగా, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత్-యూకే మధ్య మూడేళ్లకు పైగా చర్చలు జరిగాయి. ఈయూ నుంచి నిష్క్రమించిన తర్వాత భారత్‌తో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం బ్రిటన్‌కు ఆర్థికంగా ఎంతో కీలకం కానుంది. భారత్‌తో మైలురాయిగా నిలిచే వాణిజ్యం ఒప్పందం బ్రిటన్‌కు పెద్ద విజయమని ప్రధాని కీర్ స్టార్మర్ సంతోషం వ్యక్తం చేశారు.

# 100శాతం రుజువు ఉంది తప్పించుకోలేరు

మొదటి పేజి తరువాయి

వారి వెంట తాము పడతామని వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికల సంఘం తన విధులను సరిగ్గా నిర్వహించడం లేదని విమర్శించారు. బిహార్?లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ నేపథ్యంలో ఎన్నికలను బహిష్కరించాలంటూ ఆర్జేడీ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. "ఎన్నికల సంఘానికి ఒక సందేశం పంపాలని అనుకుంటున్నాను. దీని నుంచి తప్పించుకోగలమని మీరు, మీ అధికారులు భావిస్తే పొరపాటు పడినట్లే. మీరు దీని నుంచి తప్పించుకోలేరు. ఎందుకంటే మేము వెంటాడుతూనే ఉంటాం. పరిశీలించిన ఒక్క నియోజకవర్గంలోనే మేము మోసాన్ని గుర్తించాం. మిగిలిన చోట్ల కూడా ఇటువంటి డ్రామానే నడుస్తోంది. మేము పరిశీలించిన నియోజకవర్గంలో కొత్తగా వేలాది మంది ఓటర్లు వచ్చారు. వారి వయస్సులు 45, 50, 60, 65లుగా ఉన్నాయి. దీని నుంచి ఎన్నికల కమిషన్, సంబంధిత



అధికారులు తప్పించుకుంటామని భావిస్తే పొరపడ్డట్లే. తప్పకుండా వారికోసం మేము వస్తాం"

రాహుల్ గాంధీ, లోక్?సభలో ప్రతిపక్ష నేత

మరోవైపు బిహార్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించుకుంది. ఓటర్లను తొలగిస్తున్నారనే విపక్షాల ఆరోపణలను తోసిపుచ్చింది. ఓటరు జాబితా సవరణపై కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని ఈసీ ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. చనిపోయినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారి పేరుతో నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామని ఆయన ప్రశ్నించారు. బిహార్ ఎన్నికలకు ముందు ఈసీ, కేంద్రప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఓటరు జాబితా సవరణ చేపట్టాయని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో సీఈసీ ఈమేరకు స్పందించారు. బిహార్ ఓటరు జాబితా నుంచి 56 లక్షల ఓటర్లను తొలగించాలని గుర్తించినట్లు ఆయన చెప్పారు. అందులో 20లక్షలు చనిపోయినవారు, 28లక్షలు శాశ్వతంగా వలస వెళ్లినవారు, మరో 7లక్షల మంది ఒకటి కంటే ఎక్కువచోట్ల ఓటర్లుగా నమోదయ్యారని, లక్షమంది లెక్కలో లేని ఓటర్లని ఈసీ జాబితా వెల్లడించింది. మరో 15లక్షల మంది ఓటర్ సవరణ ఫామ్ తిరిగి సమర్పించలేదని ఈసీ పేర్కొంది..

# ధర తక్కువున్నా.. ఎందుకు కొంటలేరు?

కొవిడ్ సమయంలో ఎవరి నోట విన్నా డోలో మాత్ర పేరు మార్మోగింది. ప్రతీ డాక్టర్ కూడా డోలో 650 జ్వరం కోసం వేసుకోమని ప్రిస్క్రైబ్ చేశారు. కొంతమంది తమ యూట్యూబ్ వీడియోలలో ఈ మాటే పదేపదే చెప్పారు. ఇదేదో కొవిడ్‌కి కొత్త మందు కనిపెట్టారేమో అన్నట్టు సాధారణ మనిషి మెదడును బ్రెయిన్ వాష్ చేశారు. ఇతర మాత్రలు ఉన్నప్పటికీ అందరూ అదే మాత్ర కొనడం ఆరంభించారు. తద్వారా ఈ కంపెనీ, వేల కోట్ల రూపాయల వ్యాపారం ఒక జ్వరం టాబ్లెట్‌తో చేసుకుంది.

సెలబ్రెటీలకు.. సామాజిక బాధ్యత అవసరం లేదా?

కొవిడ్ తర్వాత ఒక సంస్థ పరిశోధనలో తేలింది ఏమిటంటే, ఈ కంపెనీ కొవిడ్ సమయంలో కూడా తన బ్రాండ్‌ను అమ్ముకోవడానికి అనైతికంగా వైద్యులకూ, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్‌కీ దాదాపు వెయ్యి కోట్ల రూపాయల ఫ్రీబీల ప్రసాదం పంచిందని ఇదంతా ప్రజల డబ్బే కదా!

బీజేపీ కోర్టులోకి.. బీసీ రిజర్వేషన్ల బంతి

మాత్రలతోనే మస్తు లాభాలు..

బ్రాండెడ్ మందుల పేర్ల మీద ఒకే కంపోజిషన్‌ను రక రకాల కంపెనీలు వివిధ రకాల పేర్లతో వివిధ రకాల రేట్లకు అమ్ముతున్నాయి. కొన్నిసార్లు ఆ తేడా ఒక స్ట్రిప్‌కు లెక్క వేసుకుంటే, ఒక కంపెనీ దానిని 150 రూపాయలకు అమ్మితే, మరో కంపెనీ 500 రూపాయలకు కూడా అమ్ముతుంది. మరో కంపెనీ ఓ అరవై రూపాయలకు కూడా అమ్మగలదు. ఇలా ఎన్నో టాబ్లెట్లు, ఎన్నో మందులు ఫార్మసీ దుకాణాల అరల్లో నిండిపోయి ఉన్నాయి. ఈ రోజు చాలా ఎక్కువ మంది వైద్యులు తమ పాకెట్స్ నింపుకోవడం కోసం ఆలోచిస్తున్నారు. అయితే, నైతిక విలువలతో బాధ్యతా యుతంగా పనిచేసే వైద్యులు కూడా ఉన్నారు. కానీ, వారి సంఖ్య మెల్లమెల్లగా తగ్గిపోతోంది.

అమ్మాయిలు.. ఫొటో మార్ఫింగ్‌లకు భయపడకండి!

ఏ మందు వాడాలో.. ఎవరు చెప్పాలి!

మందుల కంపెనీలకూ, మందుల దుకాణాలకూ, డాక్టర్లకూ, హాస్పిటల్స్‌కూ మధ్య చీకటి సంబంధాలు వైద్యాన్ని సాధారణ మనిషి నుండి దూరం చేస్తున్నాయి. ఒక డాక్టర్ ఒక పేషెంట్‌కు ఏ మందు ప్రిస్క్రైబ్ చెయ్యాలో, ఏ కంపెనీ ఔషధం రాయాలో నేడు ఔషధాల కంపెనీలు నిర్ణయి స్తున్నాయి. తమ ప్రొడక్ట్ ఎంత ఎక్కువ ప్రమోట్ చేస్తే వారికి అంత ప్రయోజనం ఉంటుంది. కొవిడ్ సమయంలో డోలో కథ కూడా సరిగ్గా అలాంటి కోవకు చెందినదే. చాలా చవకగా దొరికే పారాసెటమాల్ విడిచిపెట్టి ప్రతి ఒక్కరూ కూడా డోలో 650 మీద పడ్డారు. సరిగ్గా కంపెనీలు ఇదే పని ఇతర టాబ్లెట్ల విషయంలో వాడుతున్నాయి.

ఈ నాయకులా.. భవిష్యత్ తరాలకు దిక్సూచి!

అక్కడ స్ట్రిప్ పది.. ఇక్కడ వంద

పోనీ జనరిక్ మందులు వాడి తక్కువ ఖర్చుతో రోగం నయం చేసుకుందాం అంటే అక్కడ కూడా పరిస్థితి అయోమయంగా ఉంది. బ్రాండెడ్ మందు అంటే ఒకే కంపోజిషన్‌ను వివిధ రకాల పేర్లు పెట్టి వివిధ రకాల కంపెనీలు అమ్ముతాయి. జనరిక్ మందులు అంతే.. ఇవి అదే కంపోజిషన్‌ను వివిధ పేర్లతో చవకగా అమ్ముతాయి. ప్రభుత్వం, ప్రధానమంత్రి జన్ ఔషధీలో ఈ మందులను అందుబాటులో ఉంచుతోంది. ఒక బ్రాండెడ్ మందు పది టాబ్లెట్లు వంద రూపాయలు అయితే.. ఇవి పది రూపాయలకే అమ్మగలవు. అంత చవకగా ఉంటాయి.

జనరిక్ అంటేనే భయపెడుతున్నారు..

జనరిక్ మందులు కొనుక్కుందామని రోగి అనుకున్నా డాక్టర్లు అలా జనరిక్ పేర్లతో ప్రిస్క్రైబ్ చెయ్యరు. ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి, కొందరు తమ విపరీతమైన లాభాలు మిస్ అయిపోతాయని జనరిక్ వైపు వెళ్లడం లేదు. రెండు, ఈ జనరిక్ మందుల్లో నాణ్యతపై తమకు నమ్మకం కుదరడం లేదని వైద్యులు చెబుతున్నారు. ఏది ఏమైనా నష్టపోయేది మరలా రోగి మాత్రమే. ఎక్కువ శాతం జనరిక్ మందులు మన దేశం నుండి బయట దేశానికి ఎగుమతి అవుతున్నాయి. కానీ మన దేశంలో మాత్రం ఎక్కువ బ్రాండెడ్ మందులు మాత్రమే మందులు దుకాణాల్లో కనిపిస్తున్నాయి. పేషెంట్ తనకి కావలసిన టాబ్లెట్‌పై డాక్టర్ ఎంత ధర రాసినా కొనక తప్పడం లేదు. మరోవైపు, అదే కంపోజిషన్ జనరిక్ మందుల్లో కొందామా అంటే ఆ వైద్యులు ఆ మందుల మీద నమ్మకం కలిగించడం లేదు. తమ ప్రిస్క్రిప్షన్‌లో అలా రాయడం లేదు. ఫలితంగా రోగి ఏం చేయాలో అర్థం కానీ అయోమయంలో ఇరుక్కున్నాడు.

జనరిక్ నాణ్యతపై చెకింగ్ ఏది?

ఇక జనరిక్ మందుల విషయానికొస్తే, ఇవి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాయా? లేదా అన్నది ఏ సంస్థలు కూడా కచ్చితంగా పరిశోధన చేసి చెప్పడం లేదు. ప్రభుత్వం కూడా తమ నిర్వహణ సంస్థల ద్వారా మాటిమాటికీ క్వాలిటీ చెకింగ్‌లు చేయించి ఆయా ప్రమాణాలను వెలుగులోకి తేగలిగితే ప్రజలు ఈ మందుల విషయంలో మరింత నమ్మకం కలిగి ఉండేవారు. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఈ మందులు పుట్టగొడుగుల్లా వ్యాపించినప్పటికీ సరైన నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆ మధ్య వార్తల్లో మనకి తెలిసింది. ఈ ప్రమాణాలు ఎలా ఉన్నాయో బాధ్యతా యుతంగా చెప్పే ప్రభుత్వ సంస్థలు కరువైనప్పుడు సగటు పౌరుడు మందుల విషయంలో డాక్టర్‌నే కదా నమ్మేది! దీనికి తోడు గోరుచుట్టు మీద రోకటి పోటుగా నకిలీ మందులు ఒరిజినల్ మందుల మధ్య కలిసిపోయి సమస్యను మరింత జఠిలం చేస్తున్నాయి. ఇలా, వైద్య రంగంలో దోపిడీ కారణంగా కంపెనీల లాభాలూ, వైద్యుల ఆదాయాలూ అనూహ్యంగా పెరిగాయి. కానీ, పేదలనూ, మధ్య తరగతినీ మెడికల్ పావర్టీలోకి ఈ దోపిడీ నెట్టేస్తోంది.

# సంపాదకీయం

## బనకచర్లకు ప్రధాన అడ్డంకి ఎవరు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గోదావరి%-%బనకచర్ల అనుసంధానానికి తెలంగాణలోని అధికార, ప్రతిపక్షాలు అడ్డుపడటంతో ఆ ప్రాజెక్టు ముందుకు సాగడం లేదని చాలామంది భావిస్తున్నారు. ఇది అర్ధ సత్యం మాత్రమే. బనకచర్లపై తొలుత బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో తన పార్టీ వారికి ఇచ్చిన ప్రజంటేషన్‌లో ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు%-%రేవంత్‌రెడ్డి పైనే విమర్శనాస్త్రాలు సంధిస్తూ ప్రసంగించారు. సమావేశం ఆఖరులో కూడా బనకచర్ల అనుసంధానం వల్ల తెలంగాణ నీటి వాటాకు ఎలా నష్టం కలుగుతుందో చెప్పలేదు. భవిష్యత్తులో ట్రిబ్యునల్ ఏర్పడితే 'ఇన్ని వేల కోట్లు వ్యయమయ్యాయి, కాబట్టి నికర జలాలు కేటాయించమని' ఆంధ్రప్రదేశ్ కోరే అవకాశం ఉందని మాత్రమే ఆరోపించారు. అంతేకాదు, గోదావరి జలాలు కృష్ణలో కలిస్తే ట్రిబ్యునల్ అవార్డు మేరకు కృష్ణా జలాలు 200 టీఎంసీలు తెలంగాణకు లభ్యమవుతాయని సంతోషం వ్యక్తం చేశారు. ఇక అధికార పక్షం తరఫున తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గాని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గాని తమకు ఏ విధంగా నష్టమో నిర్దిష్టంగా చెప్పలేదు. ఇది తొలి దశ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టుకు ఎప్పుడైతే కేంద్ర ప్రభుత్వానికి చెందిన రాజ్యాంగబద్ధత గల సంస్థలు కొర్రీలు వేశాయో, అప్పటి నుంచి తెలంగాణలోని అధికార ప్రతిపక్షాలకు బనకచర్లకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు కావలసినంత ఇంధనం దొరికింది. తొలుత, కేంద్ర పర్యావరణ శాఖకు చెందిన నిపుణుల మదింపు కమిటీ కొర్రీ వేసింది. అంతర్ రాష్ట్ర జల వివాదం ఉందని, ముందుగా కేంద్ర జల సంఘం వద్ద తేల్చుకొని, తర్వాత తమ వద్దకు రమ్మంది. ఇది అర్థం లేని కొర్రీ. ఉమ్మడి రాష్ట్రంలో గాని, ఇటీవల తెలంగాణలో గాని పలు ప్రాజెక్టులకు కేంద్రం జల సంఘం ఆమోదం లేకున్నా పర్యావరణ అనుమతులు ఇచ్చిన సందర్భముంది. పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం ఆమోదించలేదు. కాని పర్యావరణ అనుమతులు లభించాయి. మరి బనకచర్లకు మాత్రమే ఎందుకిలా జరిగింది? పైగా కేంద్ర జల సంఘం మరీ చోద్యమైన ప్రశ్నలు వేసింది. వరద జలాలకు నిర్వచనం చెప్పమంది. వరద జలాలను ఎలా లెక్కిస్తారో వివరించమని కోరింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలే కాకుండా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు 75 శాతం డిపెండబిలిటి ఉన్న తర్వాత మిగిలే వరద నీళ్లలో బనకచర్లకు ఉండే డిపెండబిలిటి శాతం నివేదించమని కోరింది. అంతర్ రాష్ట్ర జల వివాదంతో పాటు ఇంకా కేంద్ర జల సంఘం అడిగిన సమాచారం పరిశీలిస్తే, పొమ్మన లేక పొగబెట్టిన చందంగా ఉంది. కిందా మీదా పడి కేంద్ర జల సంఘం అడిగిన సమాచారం ఇవ్వవచ్చు. దాంతో అది సంతృప్తి పడుతుందా? లేదా అనేది వేరే విషయం. కానీ పోలవరం ప్రాజెక్టు అథారిటీ లేవనెత్తిన సందేహాలు మాత్రం ఇప్పట్లో తీర్చగలిగేవి కావు. పోలవరం ప్రస్తుతం 41.15 మీటర్ల ఎత్తులో తొలి దశకు మాత్రమే కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందన్న అసలు చిదంబర రహస్యం పేర్కొంటూ, పూర్తి ప్రయోజనాలు తొలి దశలో తీరవని, ప్రాజెక్టు 45.72 మీటర్లు ఎత్తులో నిర్మాణం జరిగిన తర్వాతే బనకచర్ల అనుసంధానం ఆలోచన చేయాలని తేల్చేసింది. ఇది వాస్తవం కూడా. నికర జలాలు గల పోలవరం రెండవ దశ డీపీఆర్ ఆమోదం గురించి పట్టించుకోకుండా, వరద జలాల ఆధారంగా ఉండే ప్రాజెక్టుల కోసం వెంపర్లాడటం ఒకింత ఆశ్చర్యమే. అంతేకాదు, పోలవరం ఆపరేషన్ షెడ్యూల్ మార్చవలసి ఉంటుందని, కొత్తగా అనుమతులు పొందవలసి ఉంటుందని అథారిటీ బాంబు పేల్చింది. ముమ్ముందు, ఈ అగడ్తను కేంద్ర జల సంఘం తిరస్కరించి, డీపీఆర్ ఆమోదిస్తుందా? ఇక, మరొక చట్టబద్ధత గల గోదావరి యాజమాన్యం బోర్డు కూడా మోకాలడ్డింది. కేంద్ర ప్రభుత్వానికే చెందిన నాలుగు సంస్థలు కట్టగట్టుకొని బనకచర్ల అనుసంధానానికి వ్యతిరేకంగా నివేదికలు ఇచ్చిన తర్వాత తెలంగాణలో అధికార, ప్రతిపక్షాలు మరెంతగా చిందులు వేస్తాయో ఊహించవచ్చు. ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశానంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సంస్థలే వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొనడం గమనార్హం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ తన అధీనంలో ఉండే సంస్థలచే అనుకూలమైన రిపోర్టు ఇప్పించే అవకాశం లేదు. ఆ పార్టీ తన చేతులకు మట్టి అంటకుండా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తన కన్నా వెనుకబడటం, పార్లమెంటు ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో, రానున్న శాసనసభ ఎన్నికల్లో సొంతంగా అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బనకచర్ల అంశంలో ఏ మాత్రం అనుకూలంగా వ్యవహరించినా, అటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇటు బీఆర్ఎస్ పార్టీ... బీజేపీని బదనాం చేసే అవకాశం ఉంది. అందుకే అపెక్స్ కౌన్సిల్ సమావేశం కాకుండా, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. ఇందులో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రేక్షకపాత్ర వహించారు. నిపుణుల కమిటీ ప్రతిపాదన కూడా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగీకరించారు. కొసమెరుపు ఏమంటే%-% నిపుణుల కమిటీ పరిశీలనలో బనకచర్ల పేరు కేంద్ర జల వనరుల శాఖ విడుదల చేసిన ప్రకటనలో లేదంటున్నారు. వాస్తవం చెప్పాలంటే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని కాళేశ్వరం ప్రాజెక్టు లొసుగులతో బదనాం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేసే కొద్దీ, బీఆర్ఎస్ పార్టీ నేతలు రేవంత్‌రెడ్డి నేపథ్యం బూచిగా చూపెట్టి,

# దర్యాప్తు ప్రశ్నార్థకం కారాదు!




అంతా ఎప్పటిలాగే గడిచిపోతున్నదనుకునే వేళ హఠాత్తుగా సంభవించిన పేలుడు జనాన్ని భయకంపితుల్ని చేస్తుంది. తేరుకున్న వెంటనే అది మిగిల్చిన ప్రాణనష్టాన్నీ, విధ్వంసాన్నీ కళ్లారా చూశాక ఆ భయాందోళనలు ఎన్నో రెట్లు పెరుగుతాయి. తీవ్ర గాయాలై కాళ్లూ చేతులూ తెగిపడినవారి ఆర్తనాదాలు మిన్నంటుతాయి. సమాజంలో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతాయి. నేరగాళ్లను పట్టి బంధించాలన్న డిమాండు ఊపందుకుంటుంది. తీరా దీర్ఘకాలం గడిచాక నిందితులు నిర్దోషులనీ, దర్యాప్తు లోపభూయిష్టమనీ తేలితే ప్రజానీకంలో నిరాశా నిస్పృహలు ఆవరించవా? బాధిత కుటుంబాలు మరోసారి రోదించవా? 189 మంది మరణానికీ, 816 మంది క్షతగాత్రులు కావటానికీ కారణమైన 2006 నాటి పేలుళ్ల ఘటనల్లో బొంబాయి హైకోర్టు దాదాపు 20 యేళ్లు కావస్తుండగా వెలువరించిన తీర్పు అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. పోలీసులు ఈ కేసులో వెనువెంటనే 13 మందిని అరెస్టు చేశారు. వారంతా ప్రధాన నిందితులని, మరో 15 మంది పరారీలో వున్నారని తేల్చారు. నిషేధిత ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)కి చెందిన ఈ నిందితులకు పాకిస్తాన్ ఉగ్ర సంస్థ లష్కరే తొయిబాతో సంబంధ బాంధవ్యాలున్నాయని ఆరోపించారు. పేలుళ్ల ఘటనలు జరిగిన కొద్ది రోజుల్లోనే నిందితులను అరెస్టు చేయటంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ప్రత్యేక కోర్టు 2015 సెప్టెంబర్‌లో ఒకరు మినహా మిగిలిన 12 మందినీ దోషులుగా నిర్ధారించింది. వారిలో అయిదుగురికి ఉరిశిక్ష, మిగిలినవారికి వేర్వేరు రకాల శిక్షలు పడ్డాయి. 2021లో ఒకరు కోవిడ్ వ్యాధితో మరణించారు. జనం కిక్కిరిసి ప్రయాణించే సాయంత్రం సమయాన్ని పేలుళ్లకు ఎంచుకుని ఏడు లోకల్ రైళ్లలో బాంబులుంచి ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. తమ ముందు విచారణకొచ్చిన కేసుల్లో న్యాయస్థానాలు సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలిస్తాయి. నిందితులుగా చూపించిన వారికి ఆ ఘటనలతో వున్న సంబంధం ఏమిటో, ఏ ప్రాతిపదికన వారే కారకులని పోలీసులు నిర్ధారణకొచ్చారో తరచి చూస్తాయి. ఎంతమంది దోషులైనా తప్పించుకోవచ్చుగానీ, ఒక్క నిరపరాధికి కూడా శిక్షపడరాదన్న సూత్రమే దానికి మూలం. ఉగ్రవాదం మన దేశానికి కొత్తగాదు. దశాబ్దాలుగా అడపా దడపా ఏదో ఒక మూల అది తలెత్తుతూనే వుంది. వివిధ సంఘటనల్లో పదులకొద్దీ మంది మరణిస్తున్నారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడానికన్నట్టు కొత్త చట్టాలు వస్తున్నాయి. ఉన్న చట్టాలు మరింత కఠినతరమవుతున్నాయి. కానీ చాలా సందర్భాల్లో జరుగుతున్నదేమిటో 2006 నాటి ముంబై పేలుళ్ల ఉదంతమే తార్కాణం. 671 పేజీల తీర్పులో ముంబై హైకోర్టు ధర్మాసనం ప్రస్తావించిన లోటుపాట్లు గమనిస్తే ఇంత నాసిరకంగా దర్యాప్తు జరిగిందా అనిపిస్తుంది. నిందితుల ప్రమేయాన్ని సందేహాతీతంగా నిరూపించాలన్న కర్తవ్యం కన్నా, ఏదో అయిందనిపిద్దామన్న ధోరణే ఉగ్రవాద వ్యతిరేక దళం(ఏటీఎస్) దర్యాప్తులో కనబడిందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించాల్సి వచ్చిందంటే పరిస్థితిని అంచనా వేసుకోవచ్చు. పేలుళ్ల ఉదంతాలప్పుడు పౌరుల్లో ఆగ్రహావేశాలు కలుగుతాయి. ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయటం లేదన్న ఆవేదన వ్యక్తమవుతుంది. రాజకీయ పక్షాల, ఇతర సంస్థల ఆరోపణలు సరేసరి. అందువల్ల దర్యాప్తు చేసేవారిపై ఒత్తిళ్లు పెరుగుతాయన్నది కూడా వాస్తవం. కానీ ఇవేవీ వారిని ప్రభావితం చేయకూడదు. ఘటనాస్థలిలో దొరికిన చిన్న చిన్న ఆధారాలతో అల్లుకుపోతూ ఒక పెద్ద కుట్రను ఛేదించినప్పుడే, నిజమైన నిందితులను పట్టుకున్నప్పుడే సమాజం సురక్షితంగా వుంటుంది. ధర్మాసనం వ్యాఖ్యానించినట్టు నిందితులను పట్టుకున్నామని, అంతా పరిష్కరించామన్న తప్పుడు అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగించటం వల్ల సమాజానికి ఒరిగేదేమీ వుండదు. తప్పించుకున్న అసలు నిందితులు మరో దురంతానికి పథక రచన చేస్తారు. నిందితులుగా ముద్రపడినవారి కుటుంబాలు దిక్కుతోచక అల్లాడతాయి. జనానికి కావాల్సింది ఆ దారుణానికి పాల్పడ్డ నేరగాళ్లను పట్టుకోవటం తప్ప ఆ పేరిట ఎవరో కొందరిని నిందితులుగా చూపటం కాదు. దేశం మొత్తాన్ని పట్టికుదిపిన కేసులో సాదాసీదా దర్యాప్తు సరికాదని పోలీసు ఉన్నతాధికారులకు అనిపించకపోవటం ఆశ్చర్యం. ఎన్నో కేసుల దర్యాప్తులో పాలుపంచుకొని, ఎంతో అనుభవాన్ని గడించిన వారంతా తమ స్థాయిలోనే ఈ లోటుపాట్లను పట్టుకోవటం అసాధ్యం కాదు. కనీసం న్యాయస్థానం ముందుకెళ్తే ఎలాంటి సందేహాలు ఎదురవుతాయోనన్న బెరుకు ఎవరిలోనూ లేకపోవటం విస్మయం కలిగిస్తుంది. సాంకేతిక కారణాలతోనే ఈ కేసు కొట్టేశారని, సుప్రీంకోర్టుకు వెళ్లి దోషులకు శిక్షపడేలా చేస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. సాంకేతిక కారణాల సంగతలా వుంచి నిందితుల ఒప్పుకోలు పత్రాలన్నీ దాదాపు ఒకే మాదిరి వుండటం, పొంతన లేని సాక్ష్యాలు నిందితుల అపరాధత్వంపై సందేహాలు కలిగించాయి. తాము నిర్దోషులమని నిరూపించుకునే బాధ్యత నిందితులపైనే వుండేలా చట్టాలు పదునెక్కాయి. కానీ పోలీసులు సక్రమంగా వ్యవహరించి నేరాంగీకారంతో సరిపోలే విధంగా తిరుగులేని సాక్ష్యాధారాలు చూపలేకపోతే ఆ నిబంధన కొరగానిదవుతుంది. దర్యాప్తు ప్రక్రియకు అవరోధంగా మారుతుంది. కనీసం పేలుళ్లలో వాడిన బాంబులేమిటో ఏటీఎస్ నికరంగా చెప్పలేకపోయింది. రేపు సర్వోన్నత న్యాయస్థానం ఏం నిర్ధారిస్తుందో చెప్పలేం. ఇప్పటికైతే బాధిత కుటుంబాలకు ఖేదం మిగిలింది. ఈ తీర్పు దర్యాప్తు సంస్థల తీరుతెన్నులను మరింత పదునెక్కించగలగాలి. నిజమైన నేరగాళ్లను బోనెక్కించాలి.

# నవయువ నాయకుడు




వస్తదో, రాదోనసుకున్న తెలంగాణ కోసం ఉద్యమించేందుకుగాను అమెరికాలోని మంచి ఉద్యోగానికి యువనేత కేటీఆర్ రాజీనామా చేశారు. అరువై ఏండ్ల కలను సాకారం చేయడంలో తనదైన పాత్ర పోషించారు. అంతేకాదు, రాష్ట్ర పురోగమనంలో మంత్రిగా తన మార్క్ పాలనను చూపించారు. సుదీర్ఘ ఉద్యమం తర్వాత వచ్చిన రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రిగా ఆయా రంగాల సమ్మిళితమై పురోభివృద్ధిలో ఆయన చేసిన అవిరళ కృషి అనిర్వచనీయం. ప్రపంచ పారిశ్రామిక యవనికపై తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కేటీఆర్ ఎక్కని మెట్టు లేదు, తొక్కని గడప లేదు. ప్రపంచ ఐటీ దిగ్గజ కంపెనీలైన గూగుల్, అమెజాన్, ఫాక్స్‌కాన్ వంటి సంస్థలను తెలంగాణ వైపు ఆకర్షించడంలో కేటీఆర్ చేసిన శ్రమ అంతా ఇంతా కాదు. బెంగళూరును తలదన్నే రీతిలో హైదరాబాద్‌లో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేశారు. రాష్ట్రం ఏర్పడేనాటికి 57 వేల కోట్లుగా ఉన్న ఐటీ ఎగుమతులును 2023 నాటికి 3 లక్షల కోట్లకు పెంచారు. నూతనంగా దాదాపు 7 లక్షల మంది ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పొందగలిగారు. ఐటీ రంగాన్ని అగ్రశ్రేణి నగరాలకే పరిమితం చేయకుండా వరంగల్, కరీంనగర్ వంటి ద్వితీయశ్రేణి నగరాలకూ విస్తరించారు. మొత్తంగా ప్రపంచమే అబ్బురపడేలా తెలంగాణ పారిశ్రామిక విధానాన్ని రూపొందించారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక నేతన్నల బతుకులను మార్చేందుకుగాను ఆయన పడ్డ శ్రమ అనిర్వచనీయం. ఉమ్మడి పాలనలో నేతన్నల ఆత్మహత్యలు సర్వసాధారణం. అందులో సిరిసిల్ల అగ్రగామి. 'ఉరి' జిల్లాగా ఉన్న సిరిసిల్లను 'సిరుల' సిల్లగా ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ మార్చారు. అరువై ఏండ్ల పోరాటం తర్వాత కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ వలస పాలకుల వకాల్తా పుచ్చుకునేవారు తయారవుతున్నారు. అస్తిత్వంపై ప్రజలను మభ్యపెట్టి దాడులు చేస్తున్నారు. ఆ కుట్రలను తెలంగాణ పార్టీగా ప్రతిఘటించడంలో బీఆర్ఎస్‌ను ఎల్లప్పుడూ కేటీఆర్ సంసిద్ధం చేయాలని ఆశిస్తూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు.

**పిన్నింటి విజయ్‌కుమార్, 90520 39109**

### రాజకీయాల్లో తనదైన ముద్ర

ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాలకు అనుగుణంగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యువ నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు ఎన్నో విజయాలు సాధించారు. జనహితమే తన హితంగా ముందుకువెళ్తున్న ఆయన తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ఎన్నో ఆటుపోట్లను, మైలురాళ్లను అధిగమించారు. ఈ ఆధునిక సమాజంలో సేవాభావమే ఏకైక లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన నాయకులు అరుదు. అందులో కేటీఆర్ ఒక్కరనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అందుకేనేమో ఆయన నిరంతరం రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనే నిమగ్నమవుతారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆపద్బాంధవుడు అవుతారు. ప్రభుత్వ కార్యక్రమమైనా, ప్రైవేటు కార్యక్రమమైనా ఆయన మాటలు కత్తుల్లా పదునుగా మారుతుంటాయి. కేటీఆర్ నిరాడంబరంగా, ఎల్లప్పుడూ సాదాసీదా మనిషిలా కనిపిస్తుంటాడు. మాటల్లో సౌమ్యం, మనసు మనోహరం, ప్రజలు కష్టపడుతున్నారని తెలిస్తే చాలు మనవతా దృక్పథంతో తక్షణమే స్పందించే మనస్తత్వం కేటీఆర్ సొంతం. ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా తన యాసభాషను మార్చుకుంటూ అటు అమెరికా ప్రజల నుంచి, ఇటు పల్లెటూరి ముసలవ్వల దాకా అందరికీ అర్థమయ్యేరీతిలో మాట్లాడటం కేటీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య. గత తెలంగాణ ప్రభుత్వంలో ఐటీ మంత్రిగా ఎన్నో అంతర్జాతీయ ఐటీ సంస్థలను తెలంగాణకు తీసుకురావడంలో కేటీఆర్ చేసిన కృషికి వరించిన అవార్డులే నిదర్శనం. తన వాగ్ధాటితో హేమాహేమీలైన రాజకీయ నాయకులను ఉక్కిరిబిక్కిరిచేస్తూ తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఐటీ రంగానికే వన్నె తెచ్చిన మంత్రిగా ఆయన పేరు ప్రఖ్యాతులు గడించారు.

**గుండమల్ల సతీష్, 94931 55522**

### తెలంగాణ భవిష్యత్తు

భారతదేశంలో కేటీఆర్ పేరు రోజురోజుకు మార్మోగిపోతున్నది. దీనంతటికి కారణం ప్రతీ విషయంపై ఆయన చేసిన కఠోరశ్రమనే కారణమని చెప్పవచ్చు. 1976 జూలై 24న కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు–శోభ దంపతులకు సిద్ధిపేట లో జన్మించిన ఆయన తెలంగాణ ప్రజలకు ప్రత్యేక మైన నాయకుడిగా ఎదిగారు. ప్రపంచ యవనికపై పలు వేదికల్లో కేటీఆర్ ప్రసంగిస్తున్న తీరు అద్వితీ యమని చెప్పడంలో సందేహం లేదు. ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషల్లో అనర్గళంగా మాట్లాడే సత్తా ఉన్న కేటీఆర్‌ను పలు దేశాలు ప్రత్యేకంగా ఆహ్వానించాయి. అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆయనను ఆహ్వానించింది. అంతేకాదు, పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వచ్చాయంటే అందుకు కేటీఆరే ప్రధాన కారణమని ఘంటాపథంగా చెప్పవచ్చు. ప్రతిపక్షంలో ఉన్నా మొక్కవోని ధైర్యంతో ముందుకుసాగుతున్నారు. అక్రమ ఆరోపణలు, తప్పుడు కేసులు పెడుతున్నా ఎక్కడా వెరవకుండా ప్రజా హక్కులకై పరితపిస్తున్నారు. అధికారపక్షంపై బాణం ఎక్కుపెట్టి రాముడి వలె ధర్మయుద్ధం చేస్తున్నారు. రానున్న కాలంలో రాష్ట్ర రాజకీయాల్లో కేటీఆర్ కీలకం కానున్నారనడంలో కించిత్ అనుమానం లేదు.

# ఉపరాష్ట్రపతి రాజీనామా



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి హఠాత్తుగా రాజీనామా చేయడం దేశ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నది. 'ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, వైద్యు ల సలహా మేరకు' వైదొలుగుతున్నట్టు ఆయ న తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అయితే, ఈ వాదనను ఎవరూ విశ్వసించడం లేదు. ఇందుకు అనేక కారణాలు కనిపిస్తున్నా యి. 'దేవుడు మరోలా తలిస్తే తప్ప 2027 ఆగస్టు వరకు పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తా'నని ఆయనే స్వయంగా 12 రోజుల క్రితమే చెప్పడం అందులో ప్రధానమైంది. ఆయనకు గుండె సంబంధిత సమస్యలకు చికిత్స జరిగిన మాట వాస్తవమే. కానీ, అది జరిగి చాలా రోజులైంది. దీంతో రాజీనామాకు గల కారణాలపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రధానిగా నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇలాంటి పెద్ద కుదుపు ఏదీ రాకపోవడం, ధన్‌ఖడ్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఎవరికి తోచినట్టుగా వారు పరిపరి విధాలా తమ ఊహాశక్తికి పని చెప్తున్నారు. ఇటు రాజకీయ విశ్లేషకులూ విభిన్నమైన వాదనలు వినిపిస్తున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన మరుసటి రోజే రాజీనామా చేయడం సాధారణ పరిస్థితుల్లో జరిగింది ఎంతమాత్రం కాదనేది అత్యధికుల నిర్ధారణ. రాజస్థాన్‌కు చెందిన ధన్‌ఖడ్.. బెంగాల్ గవర్నర్‌గా అక్కడి దీదీ ప్రభుత్వంతో అనుసరించిన ఘర్షణ వైఖరి కారణంగా వార్తలకెక్కారు. తర్వాత ఎం.వెంకయ్యనాయుడు స్థానంలో ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టా రు. అయితే, భారతదేశ చరిత్రలో విపక్షాలు అవిశ్వాస తీర్మానం సమర్పించిన మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ చరిత్ర సృష్టించారు. ఆ తీర్మానం వీగిపోయిందనేది వేరే విషయం. ఇక తన పదవీకాలం ఇంకా (ప్రస్తుత సందర్భంలో రెండేండ్లు) మిగిలి ఉండగానే రాజీనామా చేసిన తొలి ఉపరాష్ట్రపతిగా నూ ధన్‌ఖడ్ ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. గతంలోనూ ఉపరాష్ట్రపతులు వీవీ గి రి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కేఆర్ నారాయణన్, బి.షెకావత్ రాజీనామాలు చేసినప్పటికీ వారు రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకో లేక రాష్ట్రపతిగా ఎన్నికైన కారణంగానో వైదొలిగారు. కానీ, ధన్‌ఖడ్ విషయంలో అలాంటిదేమీ జరగలేదు. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రధాని మోదీ స్పందన విస్మయం కలిగిస్తున్నది. ఇదొక సామాన్యమైన విషయం అన్నట్టుగా 'మీకు ఆయురారోగ్యాలు కలగాల'ని ఆకాంక్షించ డం ఒకెత్తయితే, 'ఉపరాష్ట్రపతి సహా అనేక పదవులు దేశం ఆయనకు ఇచ్చింద'ని పేర్కొనడం మరొకెత్తు. కాగా, రాజ్యసభ చైర్మన్ హోదాలో ధన్‌ఖడ్ నిర్వహించిన సభావ్యవహారాల సలహా సంఘం సమావేశానికి సభా నాయకుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు గైర్హాజరు కావడం అనుమానాలకు దారితీసింది. దీనిపై కినుక వహించి ధన్‌ఖడ్ తప్పుకొని ఉండవచ్చంటున్నారు. ప్రభుత్వ అభీష్టానికి విరుద్ధంగా జస్టి స్ వర్మ అభిశంసన తీర్మానాన్ని, అదీ విపక్షా ల చొరవతో చేపట్టడం కేంద్రాన్ని ఇరకాటం లో పడేసిన మాట వాస్తవం. ఇటీవల ఆయన అనేక విషయాల్లో ప్రభుత్వ ఆలోచనలతో ప్రమేయం లేకుండా స్వతంత్రించి వ్యవహరిస్తున్నారనడానికి ఇదొక సూచన మాత్రమే. పైగా పలు సందర్భాల్లో ప్రభుత్వ తీరు గురించి ఆయన నేరుగా మాట్లాడిన దాఖలాలున్నాయి. రైతుల ఆందోళన విషయమై ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోవడాన్ని ఆయన ఎత్తిచూపారు. న్యాయవ్యవస్థపై ధన్‌ఖడ్ చేసిన విమర్శలూ ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేశాయి. 'ఆరెస్సెస్ న్యాయవాది'గా పేరుపొందిన ధన్‌ఖ డ్ ఆ సంస్థ మూల సిద్ధాంతాల పట్ల అంకితభావం ఉన్న వ్యక్తి కాకపోవడం, ప్రభుత్వం తో అంతకంతకూ ఘర్షణాత్మక వైఖరి అవలంబించడం కారణంగా బీజేపీ ఆయనను వదిలించుకోవడం వైపే మొగ్గు చూపిందని చెప్పవచ్చు. ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలుగుతున్న వ్యక్తిని తగిన గౌరవంతో వీడ్కో లు సభను పెట్టడం, సన్మానించడం వంటివేవీ లేకుండానే సాగనంపడం ధన్‌ఖడ్‌కు మోదీ బృందానికి మధ్య ఏర్పడిన అగాధానికి అద్దం పడుతున్నది.

# గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం పరిశీలన

**జాతీయ కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో అధికారులకు కలెక్టర్ సూచనలు**

**జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**



పుట్టపర్తి, : గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం ఎనిమిది రోజుల పాటు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో సంబంధిత వివరాలను బృందానికి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం, మినీ కాన్ఫరెన్స్ హాలు నందు..కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి పథకం అమలుపై జాతీయ కేంద్ర బృందం సభ్యులు దయాకర్ రెడ్డి, చూడామని రెడ్డి..లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జాతీయ కేంద్ర బృందం సభ్యులు ఈ నెల 25 నుండి ఆగస్టు 1 వ తేదీ వరకు అమరాపురము, గాండ్లపెంట , రామగిరి మూడు మండలాల్లో 8 గ్రామ పంచాయితీల్లో జాతీయస్థాయి కేంద్ర బృందం పర్యటించి గ్రామీణాభివృద్ధి పనులను లబ్ది దారులతో సమావేశమై, ప్రత్యక్షంగా పరిశీలించనున్నట్టు తెలిపారు. ప్రధానంగా ఉపాధి హామీ పనులు, పెన్షన్ పంపిణీ, మహిళా సంఘాల పనితీరు, హౌసింగ్, వాటర్‌షెడ్, గ్రామ పంచాయతీ పనితీరు మొదలైన అంశాలపై ఈ బృందం దృష్టిసారించనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖాధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై పూర్తి సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా, డిఆర్డీఏ, హౌసింగ్ పీడీలు నర్సయ్య, విజయ ప్రసాద్, వెంకట నారాయణ, డిపివో సమత తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలే చెబుతున్నారు

**సంక్షేమ పథకాలు అందించడంలో పార్టీలు చూడటం లేదు**

**ఎన్.ఎస్.గేటులో జరిగిన సుపరిపాలన కార్యక్రమంలో పరిటాల సునీత**

**నాలుగేళ్లలో ఇంకా చేయాల్సింది చాలా ఉందన్న ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు : ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి గురించి ప్రజలే చెబుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గేట్ సమీపంలోని కాలనీలో నిర్వహించిన సుపరిపాలనలో – తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గత ప్రభుత్వ పాలన ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందన్నది కూడా తెలుసుకున్నారు. తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటివి అందాయా లేదా అని ఆరా తీశారు. ఇందులో చాలా మంది తమకు అన్ని పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న సంతోషం కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి 13వేల చొప్పున అందిందన్నారు. ఆగష్టు మొదటి వారంలో అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకాలన్నీ అమలు చేస్తున్నారన్నారు. అందునా పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నామన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తాము చేసిన అభివృద్ధి కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు...



# ప్రజల కష్టాలపై ముందుగా స్పందించే నాయకుడు సీఎం చంద్రబాబు

**సీఎంఆర్ఎఫ్ విషయంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సాయం అందుతోంది**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**



13మందికి రూ.5.80లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మవరం జూలై : ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే ముందుగా స్పందించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 13మందికి రూ.5.80 లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ వర్తించక అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు పొందిననట్టు వారు వివరించారు. ఆరోగ్యం విషయంలో ఇలా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో ఎంతో మంది ఇలాంటి సాయం అందిందన్నారు. నియోజకవర్గ ప్రజల తరుఫున శ్రీరామ్ ముఖ్యమంత్రికి

# ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం ప్రభుత్వ ధ్యేయం.

**ప్రభుత్వం ఆడపిల్లలకు ఎలాంటి ఆపద, అఘాయిత్యాలు జరగకుండా ప్రభుత్వం అండగా ఉంది.**

**ఆడపిల్లలు, మహిళలు భద్రత, చట్టాలు, హక్కుల పై అవగాహన పొంది ఉండాలి**

**ఆడపిల్లలు మోసపోకుండా తెలివిగా ఉండాలి.**

**సెల్ ఫోన్ వాడకంలో జాగ్రత్త వహించి, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి.**

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ ౹–**

పుట్టపర్తి– : ఆడపిల్లలు, మహిళలకు చెందిన చట్టాలు, హక్కులు హక్కులపై అవగాహన ఉండి తెలివిగా మసలుకోవాలని, పొరపాట్లకు తావివ్వక ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. గురువారం స్థానిక సాయి అరామం ఫంక్షన్ హాల్ నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం, భద్రత, మరియు హక్కుల పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ తో పాటు జిల్లా ఎస్పీ వి.రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మహిళా డి.ఎస్.పి ఆదినారాయణ, డీఈవో కృష్ణయ్య, ఎస్ ఎస్ ఏ పి ఓ దేవరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ తొలుత స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శన ను తిలకించారు. అనంతరం మహిళల రక్షణ, భద్రతా మరియు సాధికారత కోసం నేను సైతం అన్న ఫ్లెక్సీ పై సంతకాలు చేశారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు, మహిళలు భద్రత, చట్టాలు, హక్కుల పై అవగాహన పొంది ఉండి ఎదురయ్యె సమస్యలను ధైర్యంగా తెలివిగా తమకు తామే పరిష్కరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకెళ్తోందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి మహిళా చట్టాలపై సంపూర్ణ అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థినీలు ఇప్పటి నుండే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలతో పాటు మహిళా రక్షణ, భద్రత సాధికారత లపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని ముందస్తుగా నివారించడానికి చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. బాల్య వివాహాలు, గృహహింస, మహిళా ఉద్యోగుల వేధింపులు, మైనర్ బాలికలపై వేధింపులు, ఫిర్యాదులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి




వాటిని నివారించడానికి కమిషన్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాలేజీ అమ్మాయిలు శక్తి యాప్ ను తప్పక డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. మహిళలకు ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. మోసపూరిత మాటలు నమ్మవద్దని, తమ భవిష్యత్తును నష్టపోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు సంకల్పించాలని అన్నారు. ముఖ్యంగా బాలికలు మహిళలు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తెలిసి తెలియక చెడు అలవాట్లకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. సెల్ఫోన్ జీవితంలో ఒక భాగం అయిందని దానిని మంచిగా వినియోగించుకోవాలని అన్నారు. తెలిసి తెలియని వయసులో చెడు మంచి గ్రహించలేక చెడు ఆకర్షణలో పడి జీవితాలను అధోగణం చేసుకోకూడదని అన్నారు. తల్లిదండ్రులు వారి ఆడపిల్లలతోపాటు మగ పిల్లలకు కూడా బాధ్యతను తెలియజేయాలని అన్నారు. ఆడపిల్లలు ప్రతిక్షణం రక్షణలో ఉండే విధంగా ప్రవర్తించాలని అన్నారు. ఆడపిల్లలు శక్తి యాప్ ను తమ సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని, ఎలాంటి అనుమానం కలిగిన అందులో మెసేజ్ ను పంపడం చేయాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న ఘటనలు, అఘాయిత్యాలను ముందుగానే గ్రహించి సమస్య నుండి బయటపడే విధంగా ఉండాలన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని గమనించి ఎలాంటి సమస్యను తెచ్చుకోకుండా బయటపడాలని అన్నారు. నేటి యువతకు సినిమాలపై ఎక్కువ ప్రభావం ఉన్నారని దూరంగా ఉండాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో పాల్గొని చైతన్యవంతులు కావాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అమ్మాయిలు చదువుపై ఆసక్తి చూపాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు. మహిళలు చదువుకున్నా కానీ గృహహింసకు పాల్పడడం శోచనీయమని అన్నారు. ఆడపిల్లలు, మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందుగా అరికట్టేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ ద్వారా ప్రభుత్వ సహకారంతో పలు కార్యక్రమాలతో పాటు



అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. సమాజంలో ఆడ మగ తేడా లేకుండా పరస్పరం గౌరవించుకోవాలని అన్నారు. తదనంతరం పలువురు మహిళల నుండి అనేక సమస్యలతో కూడిన అర్జీలను మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు అందించారు. జిల్లా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ మహిళల సంక్షేమం, భద్రత మరియు హక్కులపై అవగాహన కార్యక్రమం ఎంతో మంచిదని ఆడపిల్లలు మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాలలో పాలుపంచుకొని చైతన్యవంతులు కావాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున జిల్లాలో నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు మహిళల భద్రత కొరకు ఈగల్ యాప్ టోల్ ఫ్రీ నంబరు 1972 ఏర్పాటు చేయడం జరిగిందని సమాచారం అందించిన వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. యువత చెడు కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోకుండా ఉండాలని ఉన్నతిగా చదువుకొని ఉన్నత స్థితికి వెళ్లాలని అన్నారు. భావి భారత పౌరులుగా తమ జీవితాలను మలుచుకోవాలని చెడు అలవాట్లకు లోనై ఆరోగ్యాలు పాడు చేసుకోకూడదని జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆడ మగ తేడా లేకుండా సమానంగా చూడాలని అన్నారు. ఆడపిల్లలు మగవారితో పాటు అన్ని పనులు చేయడం జరుగుతుందని ఆడపిల్లలు అంతరిక్ష యాత్రను కూడా చేయడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. సమస్య వచ్చిన ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని సంపాదించుకోవాలని అది ఒక విద్య వల్లే వస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా రక్షణ కొరకు అనేక కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తోందని వినియోగించుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు ఆడపిల్లలు బయటకు వెళ్లే ముందు ఫలానా చోటికి వెళుతున్నామని సమాచారం ఇచ్చి వెళ్లాలని, అలాగే వెళ్లిన తర్వాత కూడా సమాచారం అందించాలని అన్నారు. ఆడపిల్లలు మహిళలు చట్టాలు హక్కులపై తప్పక అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ " ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడము ప్రభుత్వ ధ్యేయం" పోస్టర్ ను , " ది సేఫ్టీ నెట్ ప్రొటెక్టింగ్ చిల్డ్రన్ ఇన్ ది డిజిటల్ ఏజ్" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పాఠశాల, కళాశాల విద్యార్థినిలు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లల భద్రతపై తల్లిదండ్రులే ముఖ్య పాత్ర పోషించాలి.

**పిల్లల పెంపకంలో ఆడ ,మగ అనే తేడా ఉండకూడదు.**

**ప్రతి ఒక్కరూ చెడుకు ఎంతో దూరంగా ఉండాలి.**

**మహిళల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా ఉన్నారు**

**మహిళల సంక్షేమం భద్రత హక్కులపై నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి : ఆడపిల్లలు భద్రత విషయంలో తల్లిదండ్రులే ముఖ్యపాత్ర పోషించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. మహిళల సంక్షేమం ,భద్రత పై సత్యసాయి జిల్లా మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి సాయి ఆరామం లో మహిళలకు ,బాలికలకు నిర్వహించిన జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ రాయపాటి శైలజ , స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా ఎస్పీ రత్నా, ఆర్డీఓ సువర్ణ,ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యానర్లో ఆటోగ్రాఫ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళల సంక్షేమం భద్రత హక్కులపై జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పిల్లల పెంపకంలో మగ , ఆడ అనే తేడా వారిలో రాకుండా ఇద్దరు ఒక్కటే సమానం అనే భావన పిల్లల్లో కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. బాలికలపై మీరు ఆడ వారు అని పురుషుల కంటే తక్కువగా ఉండాలని అనే విషయాలను పదేపదే ప్రస్తావిస్తూ వారి స్థాయిని తగ్గించే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు అందుకు ఉదాహరణగా రాజకీయ రంగంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్పీకర్ మీరా కుమారి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము , అంతరిక్ష యానంలో కల్పనా చావ్లా సునీత విలియమ్స్, క్రీడారంగంలో స్మృతి మందాన, మిథాలీ , దీప్తి, వంటి వారు పురుషుల కంటే ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. మన పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని ఎంతో క్రమశిక్షణతో మెలిగే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన పిల్లలు చెడుకు అలవాటు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. అంతేకాకుండా మహిళల భద్రతల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ శాఖకు సూచించినట్లు తెలిపారు. మహిళల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళల హక్కులు భద్రత కోసం ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా పోలీస్ ,



ఐసిడిఎస్, ఇతర శాఖల సమన్వయంతో మహిళలపై నేరాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా తీసుకొచ్చిన శక్తి యాప్ మరియు పోలీస్ డయల్ నెంబర్ 112 , 1972 వంటి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి మహిళలు రక్షణ పొందవచ్చని సూచించారు. గంజాయి మత్తు మద్యం వంటి వాటినీ పూర్తిగా నిర్మూలించడంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ విషయంపై పోలీస్ శాఖకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చారని ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు బాగా తగ్గాయని గుర్తు చేశారు. గంజాయిలేని ఆంధ్ర ప్రదేశ్ కా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాల పైన అఘాయిత్యాల పైన ప్రభుత్వం కఠినంగా ఉందని ఎందుకు మహిళల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి విషయాల్లో మహిళలు ,బాలికలు కూడా అత్యంత కఠినంగా వ్యవహరించాలని, అందుకు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర పోలీసుల సహకారం ప్రజలకు ఉంటుందని సూచించారు.

## రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కామెంట్స్:

జీవితంలో మహిళలు ఆనందంగా ఉండాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ సూచించారు. చెడు వ్యసనాల బారిన పడి ఎంతో మంది మహిళలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సాధించి వాటిని నిర్మూలించాలని ఉద్దేశంతో క్షేత్రస్థాయి నుంచి మహిళలకు ,బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మహిళలు బాలికలు చిన్నారులపై అనేక ఆకృత్యాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని క్షేత్రస్థాయిలో కొంత అరికట్టగలిగితే



మంచి ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మంచి ప్రయోజనాలు ఉన్నప్పటికీ జీవితానికి నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా బాగా కష్టపడి చదివి సొంత కాళ్లపై నిలబడే స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. సమాజంలో మహిళలపై వేధింపులు ఎక్కువయ్యాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం అనేక భద్రత ఏర్పాట్లను చేస్తుందన్నారు. మహిళల విషయంలో చెడుగా ప్రవర్తించే వారిని అత్యంత కఠినంగా శిక్షించేలా పోలీస్ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తోందని గుర్తు చేశారు. మహిళలపై నేరాలు, గృహహింస, పిల్లలపై ఆకృత్యాలు జరుగుతున్న నేపథ్యంలో వీటిని పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం మహిళల రక్షణ విషయంలో పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఎందుకు మహిళల్లో తో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియం చేసుకోవాలని మహిళలకు సూచించారు.

## జిల్లా ఎస్పీ రత్నా కామెంట్స్

మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం సూచన మేరకు పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని ఎస్పీ రత్న వెల్లడించారు. శక్తి యాప్ ద్వారా మహిళలకు బాలికలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇప్పటికే 11 వేల మంది మహిళలు శక్తి ఆప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారని గుర్తు చేశారు. గంజాయి లేని ఏపీగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు పోలీస్ శాఖ కఠినమైన నిర్ణయాలను తీసుకొని నేరగాళ్ళపై ఉక్కు పాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ,దిశ డి.ఎస్.పి ఆదినారాయణ ఎస్ బి సి ఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఐసిడిఎస్ మరియు మహిళలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ రూఫ్ టాప్ నిర్మాణంలో మనం ఆదర్శంగా నిలుద్దాం

**మూడు మండలాల ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ పిలుపు**

**ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహన కార్యక్రమం**

**కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్, ఎస్ఈ సంపత్ కుమార్**

**ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించేలా సోలార్ నిర్మాణం జరగాలన్న శ్రీరామ్**

రాప్తాడు : ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకోవడంలో రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం, సోలార్ రూఫ్ టాప్ నిర్మాణంపై చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గేట్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ శాఖ ఏడీఈ కార్యాలయంలో నిర్వహించిన ఈ సదస్సులో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ సంపత్ కుమార్, ఇతర అధికారులు, సోలార్ కంపెనీ ప్రతినిధులు, బ్యాంకుల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా అందించే సోలార్ ఎలా ఉంటుందన్న దానిపై ఇక్కడ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇది ఎలా పని చేస్తుంది.. ఎంత ఖర్చు చేయాలి, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణాలు, దీని వలన కలిగే లబ్ధి వంటి అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ శ్రీసత్యసాయి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని రాప్తాడు నియోజకవర్గం నుంచే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఏ పని మొదలు పెట్టినా అది విజయవంతమవుతుందన్నారు. గతంలో సోరాల్ ప్యానల్స్ చూసి దీని నుంచి కరెంట్ ఎలా వస్తుందని ఆశ్చర్యపోయే వారని.. కానీ ఈ రోజు అన్ని ప్రాంతాల్లో ఇవి కనిపిస్తున్నాయన్నారు. వ్యవసాయ భూముల్లో సోలార్ ప్రాజెక్టులు మాత్రమే ఇప్పటి వరకు చూశారని.. కానీ ఇప్పుడు మన ఇంటిపై వీటిని ఏర్పాటు చేయవచ్చన్నారు. మన ఇంటికి అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడంతో పాటు మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వాలకు విక్రయించవచ్చన్నారు. దీని ద్వారా



విద్యుత్ బిల్లులను పూర్తిగా ఆదా చేసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటి టెక్నాలజీని ప్రతి నిత్యం ప్రోత్సహిస్తుంటారన్నారు. ఆయన రాజకీయ ప్రసంగాలతో పాటు ప్రజలకు మేలు చేకూరేలా ఒక ఇంటి పెద్దలాగా సూచనలు చేస్తుంటారన్నారు. అందులో నిగూడంగా మనకు ప్రయోజనాలు కల్గించే సూచనలు ఉంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాయితీతో ఇచ్చే పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా మరింత రాయితీ ఇస్తోందంటే.. ఇది ఎంత ఉపయోగపడుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పై వీటిని ఏర్పాటు చేసుకోవడంతో పాటు మరికొందర్ని ఆ దిశగా ప్రోత్సహించాలని శ్రీరామ్ సూచించారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జిల్లాలో ముందు ఈ కార్యక్రమాన్ని మా నియోజకవర్గం నుంచే ప్రారంభిస్తున్నామన్నారు.





ఇక్కడి ప్రజలకు ఉపయోగపడే ఏ విషయంలోనైనా తాము ముందుంటామన్నారు. గతంలో విద్యుత్ బిల్లులు అధికంగా పెంచడం వలన ఎవరైనా చిన్న లైట్ వేసుకోవాలంటేనే బిల్లులకు భయపడే పరిస్థితి ఉండేదన్నారు. అందుకే ప్రధానమంత్రి మోదీ ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. సామాన్య ప్రజలకు విద్యుత్ భారం లేకుండా చూసే విధంగా ఇంటి పైన సోలార్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇందులో 60వేల వరకు సబ్సిడీ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకైతే పూర్తి ఉచితంగా ఉంటుందన్నారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 20వేల వరకు సబ్సిడీ ఇస్తోందన్నారు. దీనిపై ప్రజలకు అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని.. వీటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు వీటి గురించి వివరించాలన్నారు. ఏ ఇంటిపై ఎంత మేర సోలార్ ఏర్పాటు చేసుకోవచ్చు.. దానికయ్యే ఖర్చు ఎంత.. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ఎంత.. బ్యాంకర్లు ఎంత రుణం ఇస్తారు.. విద్యుత్ బిల్లు ఎంత ఆదాఅవుతుందన్నది వారికి తెలియజేయాలన్నారు. రుణాల విషయంలో బ్యాంకర్లు పాత వాటి గురించి ప్రస్తావన తీసుకురావదన్నారు. ఇక్కడ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పని చేస్తే.. వందశాతం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవచ్చని ఎమ్మెల్యే సునీత

## కామారెడ్డి జిల్లాలో ఆవును లాక్కెళ్ళిన చిరుత పులి ...

- అటవీ గ్రామాల్లో పెద్ద పులు లు, చిరుత పులు ల కలకలం ...



కామారెడ్డి, : కామారెడ్డి జిల్లాలో పెద్దపులిలు, చిరుత పులిల కలకలం రేగింది. కామారెడ్డి జిల్లాలో పెద్దపులిలు, చిరుతపులి ల సంచారం గ్రామాల్లో ప్రజలను తీవ్ర భయాందోళన కలిగిస్తుంది. ప్రజలు ఆరు బయట వెళ్లాలంటే కూడా భయపడుతున్నారు. సుమారు 10, 18 రోజుల నుండి పెద్దపులి కదలికలు గుర్తించిన అటవీశాఖ అధికారులు, అంతలోనే తాజాగా చిరుత పులి కదలికలు సీసీ కెమెరాలు ద్వారా గుర్తించారు. మాచారెడ్డి, రామారెడ్డి, గంభీరావుపేట్, సిరికొండ మండలాలు అటవీ ప్రాంతాలలో ఈ భారీ వన్య క్రూర మృగాలు సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. ఈ మధ్య మాచారెడ్డి, రామారెడ్డి మండలాల్లో అటవీ ప్రాంతంలో ఈ మృగాల సంచారంతో గ్రామాలు, తండాల్లో నివసించే ప్రజలు తీవ్ర భయంతో ఆందోళన చెందుతూ మమ్మల్ని రక్షించండి మహాప్రభో అని ఏకంగా వేడుకుంటున్నారు. ఇంటి బయట కొట్టాల్లో, పొలాల్లో కట్టేసి ఆవులను, మేకలను, దూడలను, బర్లను, కుక్కలను, క్రూర మృగాలు అయిన పెద్దపులి, చిరుతపులులు చంపి ఎత్తుకు వెళ్తున్నాయంటే ప్రమాదం ఏ స్థాయిలో ఉందో అటవీశాఖ అధికారులు ప్రజలకు తెలియజేశారు. చిరుత పులి ఆవును చంపి తీసుకెళ్తుండగా సీసీ కెమెరాలలో బందీ అయ్యింది. గ్రామాల్లో, తండాల్లో ఇంటి బయటకు రావద్దని చాటింపు చెప్తున్నారంటే పరిస్థితి ఎంత విషమంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రైతులు పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇంటి బయట కూర్చునే పరిస్థితి కూడా లేకపోవడం క్రూర మృగాలు అడవి నుంచి గ్రామాల్లో రావడమే కారణమని అన్నారు. పెద్ద పులులు, చిరుతపులుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు చాటింపుతో మరియు మైకుల ద్వారా అనౌన్స్మెంట్లు చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు పట్టే ప్రయత్నంలో ఉన్నారు కానీ అవి దొరకడం లేదని అన్నారు. క్రూర మృగాలను అటవీశాఖ అధికారులు పట్టుకుని ప్రజలను రక్షించాలని వేడుకుంటున్నారు.

## మానవత్వంతో ప్రాణాలను కాపాడిన భాను ప్రసాద్, గున్ రెడ్డి ప్రతాప్ రెడ్డి - కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి ...




కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రులలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న రామవ్వ, బాలకృషన్ అను పేషంట్ ల ఇద్దరికి అత్యవసరంగా చికిత్స నిమిత్తం రక్తం అవసరం కాగా పేషెంట్ కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించగా ఏబీవీపీ కార్యకర్త భానుప్రసాద్, గున్ రెడ్డి ప్రతాప్ రెడ్డి లు స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇచ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ రోజు రక్తం అత్యవసరం అని ఫోన్ చేయగానే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వెంటనే స్పందించి రక్తదానం చేశారు. అత్యవసర సమయంతో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన భాను ప్రసాద్, గున్ రెడ్డి ప్రతాప్ రెడ్డి లని సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అభినందించారు. సేవ చేయాలంటే ధనమే అవసరం లేదు సహాయం చేసే గుణం ఉంటే చాలు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. మానవసేవే మాధవసేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ధర తక్కువున్నా.. ఎందుకు కొంటలేరు?

కొవిడ్ సమయంలో ఎవరి నోట విన్నా డోలో మాత్ర పేరు మార్మోగింది. ప్రతీ డాక్టర్ కూడా డోలో 650 జ్వరం కోసం వేసుకోమని ప్రిస్క్రైబ్ చేశారు. కొంతమంది తమ యూట్యూబ్ వీడియోలలో ఈ మాటే పదేపదే చెప్పారు. ఇదేదో కొవిడ్‌కి కొత్త మందు కనిపెట్టారేమో అన్నట్టు సాధారణ మనిషి మెదడును బ్రెయిన్ వాష్ చేశారు. ఇతర మాత్రలు ఉన్నప్పటికీ అందరూ అదే మాత్ర కొనడం ఆరంభించారు. తద్వారా ఈ కంపెనీ, వేల కోట్ల రూపాయల వ్యాపారం ఒక జ్వరం టాబ్లెట్‌తో చేసుకుంది.

### సెలబ్రెటీలకు.. సామాజిక బాధ్యత అవసరం లేదా?

కొవిడ్ తర్వాత ఒక సంస్థ పరిశోధనలో తేలింది ఏమిటంటే, ఈ కంపెనీ కొవిడ్ సమయంలో కూడా తన బ్రాండ్‌ను అమ్ముకోవడానికి అనైతికంగా వైద్యులకూ, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్‌కీ దాదాపు వెయ్యి కోట్ల రూపాయల ఫ్రీబీల ప్రసాదం పంచిందని ఇదంతా ప్రజల డబ్బే కదా!

### బీజేపీ కోర్టులోకి.. బీసీ రిజర్వేషన్ల బంతి

### మాత్రలతోనే మస్తు లాభాలు..

బ్రాండెడ్ మందుల పేర్ల మీద ఒకే కంపోజిషన్‌ను రక రకాల కంపెనీలు వివిధ రకాల పేర్లతో వివిధ రకాల రేట్లకు అమ్ముతున్నాయి. కొన్నిసార్లు ఆ తేడా ఒక స్ట్రిప్‌కు లెక్క వేసుకుంటే, ఒక కంపెనీ దానిని 150 రూపాయలకు అమ్మితే, మరో కంపెనీ 500 రూపాయలకు కూడా అమ్ముతుంది. మరో కంపెనీ ఓ అరవై రూపాయలకు కూడా అమ్మగలదు. ఇలా ఎన్నో టాబ్లెట్లు, ఎన్నో మందులు ఫార్మసీ దుకాణాల అరల్లో నిండిపోయి ఉన్నాయి. ఈ రోజు చాలా ఎక్కువ మంది వైద్యులు తమ పాకెట్స్ నింపుకోవడం కోసం ఆలోచిస్తున్నారు. అయితే, నైతిక విలువలతో బాధ్యతా యుతంగా పనిచేసే వైద్యులు కూడా ఉన్నారు. కానీ, వారి సంఖ్య మెల్లమెల్లగా తగ్గిపోతోంది.

### అమ్మాయిలు.. ఫొటో మార్ఫింగ్‌లకు భయపడకండి!

### ఏ మందు వాడాలో.. ఎవరు చెప్పాలి!

మందుల కంపెనీలకూ, మందుల దుకాణాలకూ, డాక్టర్లకూ, హాస్పిటల్స్‌కూ మధ్య చీకటి సంబంధాలు వైద్యాన్ని సాధారణ మనిషి నుండి దూరం చేస్తున్నాయి. ఒక డాక్టర్ ఒక పేషెంట్‌కు ఏ మందు ప్రిస్క్రైబ్ చెయ్యాలో, ఏ కంపెనీ ఔషధం రాయాలో నేడు ఔషధాల కంపెనీలు నిర్ణయి స్తున్నాయి. తమ ప్రొడక్ట్ ఎంత ఎక్కువ ప్రమోట్ చేస్తే వారికి అంత ప్రయోజనం ఉంటుంది. కొవిడ్ సమయంలో డోలో కథ కూడా సరిగ్గా అలాంటి కోవకు చెందినదే. చాలా చవకగా దొరికే పారాసెటమాల్ విడిచిపెట్టి ప్రతి ఒక్కరూ కూడా డోలో 650 మీద పడ్డారు. సరిగ్గా కంపెనీలు ఇదే పని ఇతర టాబ్లెట్ల విషయంలో వాడుతున్నాయి.

### ఈ నాయకులా.. భవిష్యత్ తరాలకు దిక్సూచి!

### అక్కడ స్ట్రిప్ పది.. ఇక్కడ వంద

పోనీ జనరిక్ మందులు వాడి తక్కువ ఖర్చుతో రోగం నయం చేసుకుందాం అంటే అక్కడ కూడా పరిస్థితి అయోమయంగా ఉంది. బ్రాండెడ్ మందు అంటే ఒకే కంపోజిషన్‌ను వివిధ రకాల పేర్లు పెట్టి వివిధ రకాల కంపెనీలు అమ్ముతాయి. జనరిక్ మందులు అంతే.. ఇవి అదే కంపోజిషన్‌ను వివిధ పేర్లతో చవకగా అమ్ముతాయి. ప్రభుత్వం, ప్రధానమంత్రి జన్ ఔషధీలో ఈ మందులను అందుబాటులో ఉంచుతోంది. ఒక బ్రాండెడ్ మందు పది టాబ్లెట్లు వంద రూపాయలు అయితే.. ఇవి పది రూపాయలకే అమ్మగలవు. అంత చవకగా ఉంటాయి.

### జనరిక్ అంటేనే భయపెడుతున్నారు..

జనరిక్ మందులు కొనుక్కుందామని రోగి అనుకున్నా డాక్టర్లు అలా జనరిక్ పేర్లతో ప్రిస్క్రైబ్ చెయ్యరు. ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి, కొందరు తమ విపరీతమైన లాభాలు మిస్ అయిపోతాయని జనరిక్ వైపు వెళ్లడం లేదు. రెండు, ఈ జనరిక్ మందుల్లో నాణ్యతపై తమకు నమ్మకం కుదరడం లేదని వైద్యులు చెబుతున్నారు. ఏది ఏమైనా నష్టపోయేది మరలా రోగి మాత్రమే. ఎక్కువ శాతం జనరిక్ మందులు మన దేశం నుండి బయట దేశానికి ఎగుమతి అవుతున్నాయి. కానీ మన దేశంలో మాత్రం ఎక్కువ బ్రాండెడ్ మందులు మాత్రమే మందులు దుకాణాల్లో కనిపిస్తున్నాయి. పేషెంట్ తనకి కావలసిన టాబ్లెట్‌పై డాక్టర్ ఎంత ధర రాసినా కొనక తప్పడం లేదు. మరోవైపు, అదే కంపోజిషన్ జనరిక్ మందుల్లో కొందామా అంటే ఆ వైద్యులు ఆ మందుల మీద నమ్మకం కలిగించడం లేదు. తమ ప్రిస్క్రిప్షన్‌లో అలా రాయడం లేదు. ఫలితంగా రోగి ఏం చేయాలో అర్థం కానీ అయోమయంలో ఇరుక్కున్నాడు.

### జనరిక్ నాణ్యతపై చెకింగ్ ఏది?




ఇక జనరిక్ మందుల విషయానికొస్తే, ఇవి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాయా? లేదా అన్నది ఏ సంస్థలు కూడా కచ్చితంగా పరిశోధన చేసి చెప్పడం లేదు. ప్రభుత్వం కూడా తమ నిర్వహణ సంస్థల ద్వారా మాటిమాటికీ క్వాలిటీ చెకింగ్‌లు చేయించి ఆయా ప్రమాణాలను వెలుగులోకి తేగలిగితే ప్రజలు ఈ మందుల విషయంలో మరింత నమ్మకం కలిగి ఉండేవారు. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఈ మందులు పుట్టగొడుగుల్లా వ్యాపించినప్పటికీ సరైన నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆ మధ్య వార్తల్లో మనకి తెలిసింది. ఈ ప్రమాణాలు ఎలా ఉన్నాయో బాధ్యతా యుతంగా చెప్పే ప్రభుత్వ సంస్థలు కరువైనప్పుడు సగటు పౌరుడు మందుల విషయంలో డాక్టర్‌నే కదా నమ్మేది! దీనికి తోడు గోరుచుట్టు మీద రోకటి పోటుగా నకిలీ మందులు ఒరిజినల్ మందుల మధ్య కలిసిపోయి సమస్యను మరింత జఠిలం చేస్తున్నాయి. ఇలా, వైద్య రంగంలో దోపిడీ కారణంగా కంపెనీల లాభాలూ, వైద్యుల ఆదాయాలూ అనూహ్యంగా పెరిగాయి. కానీ, పేదలనూ, మధ్య తరగతినీ మెడికల్ పావర్టీలోకి ఈ దోపిడీ నెట్టేస్తోంది.

## ప్రజా సమస్యల పరిష్కారంకోసం పరిటాల శ్రీరామ్ సరికొత్త ప్రయత్నం

మీ సమస్య-మా బాధ్యత అనే
కార్యక్రమానికి శ్రీకారం
నేటి నుంచి పట్టణంలో
సచివాలయాల పరిధిలో గ్రీవెన్స్
ఆ రోజు ఓట్లు అడిగాం-ఈరోజు వారి
సమస్యలు తీర్చే బాధ్యత మాదే
ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని
శ్రీరామ్ విజ్ఞప్తి



రాప్తాడు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తైన సందర్భంగా సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతోంది. ఇప్పటికే జిల్లాలో ధర్మవరం అగ్ర స్థానంలో ఉంది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి పలు రకాల సమస్యలు శ్రీరామ్ తో పాటు టీడీపీ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వీటి పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించాలని శ్రీరామ్ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ తో పాటు పలు విభాగాల అధికారులను కూడా భాగస్వామ్యం చేయనున్నట్టు చెప్పారు. మొదట ధర్మవరం నియోజరవర్గంలో ప్రతి రోజు నాలుగు సచివాలయాల పరిధిలో గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. అన్ని చోట్ల శ్రీరామ్ స్వయంగా పాల్గొనబోతున్నారు. ముందుగా శుక్రవారం రోజు 7, 8వ వార్డులలో ప్రారంభించనున్నారు. పట్టణంలోని శివానగర్ లో ఉన్న శివాలయంలో శ్రీరామ్ ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఏడు కొళాయిల పార్కు వద్ద ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ధర్మవరం పట్టణంతో పాటు మిగిలిన నాలుగు మండలాల్లో కూడా నిర్వహించబోతున్నారు. ఇందుకు సంబంధించి రూరల్ మండల నాయకులతో శ్రీరామ్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆ రోజు మనం ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అడిగామని.. ఈ రోజు ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని ఈ సందర్భంగా నాయకులకు సూచించారు. మన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను కూడా మనం పట్టించుకోకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతారన్నారు. మనం ఏ సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నది ముందే ఆటోల ద్వారా చాటింపులు వేయించి.. వీలైనంత ఎక్కువ మంది నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు పక్కన పెట్టి.. మన నియోజకవర్గంలో మనం ఎంత వరకు వీరి సమస్యలు తీర్చగలమన్నది చూడాలన్నారు. ఇది ప్రజలకు, మనకు మధ్య బంధాన్ని మరింత పెంచుతుందని శ్రీరామ్ అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఇందులో భాగస్వామ్యులు కావాలని.. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకుని.. మీ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు...

## క్యాన్సర్ వ్యాధిని అరికట్టాలి! ఆందోళనలో ప్రభుత్వం.

క్యాన్సర్ వ్యాధి జాతీయస్థాయిలో 58 శాతం,
రాష్ట్రంలో 68 శాతం.
రాష్ట్రంలో దాదాపు ఏడాదికి
75 వేల కొత్త క్యాన్సర్ కేసులు.
క్షేత్రస్థాయి నైపుణ్యాల పెంపుతో...
సమగ్ర స్కానింగ్ ప్రక్రియ.
రాష్ట్రంలో క్యాన్సర్ విస్తృతి పక్కా
అంచనా కోసం ఎన్సీడీ 4.0 సర్వే.
ఎన్సీడీ 3.0 సర్వేలో క్యాన్సర్
వ్యాప్తి తక్కువగా ఉన్నట్లు వెల్లడి.
పటిష్టంగా మరోసారి సర్వే
చేయాలన్న మంత్రి సత్యకుమార్ యాదవ్.
ఆంధ్రప్రదేశ్ లోని అందరూ సమన్వయంతో సైనికుల్లా
పనిచేయాలన్న వైద్యారోగ్య శాఖా మంత్రి.



అమరావతి :రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి విస్తృతిపై మరింత సమగ్రంగా సర్వే చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. అసంక్రమిక వ్యాధుల వ్యాప్తిని అంచనా వేయడానికి చేపట్టిన ఎన్సీడీ 3.0 (నాన్ కమ్యునకబుల్ డిసీజెస్ ) సర్వేలో వెల్లడైన ఫలితాలు, అనుభవాల నేపథ్యంలో క్యాన్సర్ వ్యాధి ప్రబలడంపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించి ఎన్సీడీ 4.0 ను సెప్టెంబరు నుంచి చేపడతామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారంనాడు వెల్లడించారు. ఎన్సీడీ 4.0 సర్వేను పటిష్టంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ కోసం చినకాకానిలోని హాయ్ ల్యాండ్‌లో జరుగుతున్న మూడు రోజుల వర్క్ షాపులో మంత్రి గురువారం ప్రసంగించారు.

### ఎన్సీడీ 4.0 ఎందుకు?

దేశవ్యాప్తంగా మరణాలకు నాలుగవ ప్రధాన కారణమైన క్యాన్సర్ కు సంబంధించి ఎన్సీడీ 3.0లో రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాప్తికి సంబంధించి వెల్లడైన ఫలితాల్ని సమీక్షించామని, రాష్ట్రంలో క్యాన్సర్ తక్కువగా ఉన్నట్లు ఫలితాలొచ్చాయని, దీనికి కారణాలను సమగ్రంగా పరిశీలించి మరో సర్వే చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఎన్సీడీ 3.0లో భాగంగా 4.10 కోట్ల మందిని స్క్రీనింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, గతేడాది నవంబరు 14న ప్రారంభమైన సర్వేలో ఇప్పటి వరకు దాదాపు 3 కోట్ల మందిని పరీక్షించినట్లు మంత్రి తెలిపారు. నోటి క్యాన్సర్ కు సంబంధించి 2.90 కోట్ల మందిని, రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించి 2 కోట్ల మందిని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు సంబంధించి 2 కోట్ల మందిని స్క్రీనింగ్ చేశామని ఆయన వెల్లడించారు. ఈ స్క్రీనింగ్ ఫలితాల మేరకు ఈ మూడు రకాల క్యాన్సర్లు స్క్రీనింగ్ చేసిన వారిలో దాదాపు 0.35 శాతం మేరకే వ్యాధి నిర్ధారణ అయినట్లు వెల్లడైందని, ఈ ఫలితాలు దేశవ్యాప్తంగా క్యాన్సర్ ఉధృతితో పోల్చినప్పుడు బాగా తక్కువగా ఉన్నట్లు తెలిసిందని మంత్రి అన్నారు. ఈ ఫలితాలకు క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో తగు మేరకు అవగాహన లేకపోవడం, క్షేత్ర స్థాయిలో స్క్రీనింగ్ చేసే వారిలో నైపుణ్య లోపం, స్క్రీనింగ్ చేయడానికి రూపొందించిన సుదీర్ఘ ప్రశ్నావళి, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణైతే ఎదురయ్యే సామాజిక అనుభవాల పట్ల అపోహలు ప్రధాన కారణాలుగా తేలినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఇప్పటి వరకు నిర్దేశించుకున్న జనాభాలో 70 శాతానికి స్క్రీనింగ్ జరిపినట్లు మంత్రి చెప్పారు. క్షేత్ర స్థాయి కార్యకర్తల మధ్య సరైన సమన్వయం లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కూడా తక్కువ స్థాయిలో క్యాన్సర్ వ్యాధిని సూచించడానికి కారణాలని ఆయన అన్నారు.

### ఎన్సీడీ 3.0 ప్రయోజనాలు:

ఎన్సీడీ 3.0 సర్వేలో వెల్లడైన ఫలితాలపై కొంత మేరకు సందేహాలున్నా, ఈ సర్వేతో పలు ప్రయోజనాలు చేకూరాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఎన్సీడీ 1.0 సర్వే పూర్తిగా విఫలమైందని, ఎన్సీడీ 2.0 కొంత మేరకు విజయం సాధించిందని, ఎన్సీడీ 3.0 డిస్టింక్షన్ తో పాస్ కాకున్నా మంచి మార్కులొచ్చాయని, ఈ నేపథ్యంలో ఎన్సీడీ 4.0ను ప్రమాణాల మేరకు పూర్తి విజయం సాధించేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. దేశ వ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో క్యాన్సర్ వ్యాప్తిపై సర్వే చేపట్టిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు ఘనత దక్కిందని, ఈ సర్వేల వలన వ్యాధి ప్రబలత స్థాయి మరియు వేగాన్ని గుర్తించగలుగుతున్నామని మంత్రి చెప్పారు. క్యాన్సర్ వ్యాధి వ్యాప్తిపై వచ్చిన ఫలితాలతో ఎన్సీడీ 3.0 విఫలమైనట్లు అంచనాకు రావడం సరికాదని, సర్వే ప్రగతికి సంబంధించి ఎదురైన ప్రతిబంధకాలను అధిగమిస్తూ 3 కోట్ల మందిని స్క్రీనింగ్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమని, ఇందుకోసం వివిధ స్థాయిల్లో పనిచేసిన సిబ్బంది అభినందనీయులని మంత్రి అన్నారు. ఎన్సీడీ 3.0 సర్వేతో వ్యవస్థాగత పటిష్టత, లోపాలు, చేపట్టాల్సిన సంస్కరణల పట్ల అవగాహన కలిగిందని, ఈ అనుభవాలు ఎన్సీడీ 4.0 సర్వేను లోపరహితంగా నిర్వహించడానికి దోహదం చేస్తాయని మంత్రి అన్నారు.

### ఎన్సీడీల భారం:

రాష్ట్రంలో 10 ప్రధాన వ్యాధులు అనారోగ్య భారానికి కారణం కాగా అందులో 6 అసంక్రమిక వ్యాధులేనని, దీన్నిబట్టి ఈ వ్యాధుల్ని అరికట్టాల్సిన ఆవశ్యకత స్పష్టమవుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అసంక్రమిక వ్యాధుల భారం జాతీయ స్థాయిలో 58 శాతం కాగా, ఇది రాష్ట్రంలో 63 శాతంగా ఉందని, ఈ వ్యాధులు జాతీయ స్థాయిలో 65 శాతం మరణాలకు దారితీస్తుండగా రాష్ట్రంలో ఇది 68 శాతంగా ఉందంటూ మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

### స్వానుభవం

క్యాన్సర్ వ్యాధి కారణంగా తల్లిని, తోబుట్టువును కోల్పోయిన తనకు ఈ వ్యాధి విషమ పరిణామాల పట్ల పూర్తి అవగాహన ఉందని, అటువంటి స్వానుభవంతో ఈ వ్యాధిని అరికట్టడానికి తాను శాయశక్తులా పనిచేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏడాదీ దాదాపు 75,000 కొత్త క్యాన్సర్ కేసులు వెల్లడవుతున్నాయని, సాలీనా 30,000 మంది మరణిస్తున్నారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికి 70 శాతం స్క్రీనింగ్ లక్ష్యాన్ని చేరుకున్న ఎన్సీడీ 3.0ని ఈ సంవత్సరం ఆగస్టు వరకు కొనసాగిస్తామని, సెప్టెంబరు నుంచి ఎన్సీడీ 4.0ను పక్కా ప్రణాళికలతో, సరైన సమన్వయం, పర్యవేక్షణతో, క్షేత్ర స్థాయి నైపుణ్యాల పెంపుతో, సమగ్ర స్క్రీనింగ్ ప్రక్రియకు అవసరమైన సంస్కరణల ఆధారంగా చేపడతామని మంత్రి వెల్లడించారు.

## పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...

సిబ్బంది విధులలో క్రమశిక్షణ, సమయపాలన
పాటించాలి ...
- భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా
ఉండాలి - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ...




కామారెడ్డి, :మంగళవారం నాడు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాచారెడ్డి మండల పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, సిబ్బంది యొక్క బ్యారక్ పరిశీలించి శుభ్రత పాటించాలని సూచించారు. తనిఖీ సందర్భంగా మొదట రోల్ కాల్‌ను పరిశీలించి, హాజరైన మరియు గైర్హాజరైన సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. మానవ వనరుల పూర్తిస్థాయిలో వినియోగం మరియు రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇది సిబ్బందిలో నిబద్ధతను, క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసుకు క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసుకు శుభ్రమైన యూనిఫా%శీ%, నీట్ సేవింగ్ అందాన్ని తీసుకొస్తాయని వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ దర్యాప్తు ప్రక్రియలో కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి కేసును నిజాయితీతో, నైపుణ్యంతో, సమగ్రంగా విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై వేగంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విపిఒలు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల రక్షణనే ధ్యేయంగా భావిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని అన్నారు. డయల్ 100 ద్వారా అందే ఫిర్యాదులపై వేగంగా, సమర్థవంతంగా స్పందిస్తూ, ప్రజలకు విశ్వాసం కలిగించేలా వ్యవహరించాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ తెలిపారు. ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి, రూరల్ సీఐ రామన్, యస్ఐ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన జి. సాయిలు కు ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ప్రజలకు నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించే పోలీస్ సిబ్బందికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు.

### వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ...

మాచారెడ్డి మండలంలోని పాల్వంచ వాగు ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ. జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉ%శీ%ది, కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రహదారులు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ఇలాంటి సమయంలో జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారని అన్నారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీ పాన్ కార్డును ఉపయోగించి ఎవరైనా లోన్ తీసుకున్నారా? ఇలా తెలుసుకోండి.. సింపుల్ ట్రిక్!




మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి.. ఆధార్, పాన్ పత్రాలను దొంగిలించి దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. పాన్, ఆధార్‌లో మీ పేరుతో బ్యాంక్ ఖాతాను తెరిచి రుణం తీసుకోవడం వంటి వివిధ రకాల మోసాలకు పాల్పడవచ్చు. దీని కారణంగా మీరు ఇబ్బందుల్లో పడవచ్చు. లేదా మీ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. మీకు రుణం అవసరమైనప్పుడు, మీరు దానిని పొందకపోవచ్చు. అందువల్ల పాన్, ఆధార్ పత్రాలను దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. అనుమతి లేకుండా ఎవరైనా మీ పాన్‌ను దుర్వినియోగం చేస్తున్నారో లేదో తెలుసుకోవడం ఎలాగో తెలుసుకుందాం.

### మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తూ ఉండండి..

మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం వలన మీ పాన్ కింద నమోదు చేయబడిన అన్ని ఆర్థిక కార్యకలాపాలు వెల్లడి అవుతాయి. మీ పాన్, మీ పేరుతో తెరిచిన బ్యాంక్ ఖాతాలు, రుణాలు, క్రెడిట్ కార్డులు మొదలైన వాటి గురించి మీకు అన్నింటి గురించి సమాచారం లభిస్తుంది. మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం మర్చిపోవద్దు. భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ ఏజెన్సీలు ఉన్నాయి. CIBIL, Experian, Equifax, CRIF eT]jáTT Highmark గుర్తింపు పొందిన క్రెడిట్ బ్యూరోలు. భారతదేశంలో %జ×దీ×లా% అత్యంత విస్తృతంగా ఉపయోగించబడుతున్నప్పటికీ, మీరు పైన పేర్కొన్న నాలుగు నుండి క్రెడిట్ నివేదికను పొందవచ్చు. మీరు ఆ క్రెడిట్ బ్యూరోల అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లి నివేదికను పొందవచ్చు. లేదా PhonePe, Paytm, Google Pay, బ్యాంక్ యాప్‌లు మొదలైన వివిధ ప్లాట్‌ఫామ్‌లలో క్రెడిట్ నివేదికను తనిఖీ చేయవచ్చు. మీ పాన్, మొబైల్ నంబర్ అందించడం ద్వారా మీరు క్రెడిట్ రిపోర్ట్ పొందవచ్చు. మీరు ఒక ఏజెన్సీ నుండి సంవత్సరానికి ఒకసారి ఉచిత రిపోర్ట్ పొందవచ్చు. గమనిక: ఇక్కడ క్రెడిట్ స్కోరు భిన్నంగా ఉంటుంది, క్రెడిట్ నివేదిక భిన్నంగా ఉంటుంది. క్రెడిట్ స్కోరులో 300-900 వరకు స్కోరు మాత్రమే ఉంటుంది. క్రెడిట్ నివేదికలో అన్ని లావాదేవీ వివరాలు ఉంటాయి. మీరు తీసుకున్న రుణాలు, క్రెడిట్ కార్డులు ఏమిటో మీకు తెలుస్తుంది. ఇవి కాకుండా మరేదైనా రుణాలు, క్రెడిట్ కార్డులు రిజిస్టర్ అయ్యాయో లేదో తనిఖీ చేయండి. మీది కాని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ చేయండి. అలాగే, మీ అనుమతి లేకుండా క్రెడిట్ బ్యూరోలకు ఏవైనా విచారణలు జరిగాయో లేదో తనిఖీ చేయండి. వీటిలో ఏవైనా రిజిస్టర్ చేయబడి ఉంటే, మీ పాన్ నంబర్‌ను మరొకరు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.

### మోసగాళ్ళు మీ పేరు మీద రుణం తీసుకుంటే ఏం చేయాలి?

మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి. మీరు ఈ విషయాన్ని క్రెడిట్ బ్యూరోల దృష్టికి కూడా తీసుకురావాలి. మీరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

# పతంజలి ఫుడ్స్ స్టాక్ రికార్డు సృష్టించబోతోందా?




ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా.. సోమవారం పతంజలి ఫుడ్స్ షేర్లలో స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, గత ఒక నెలలో కంపెనీ షేర్లు 20 శాతం పెరిగాయి. ప్రత్యేకత ఏమిటంటే గత వారంలో కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. కంపెనీ బోనస్ షేర్లను ఇస్తామని ప్రకటించినప్పటి నుండి కంపెనీ షేర్లు పెరిగాయి. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే పతంజలి స్టాక్ 52 వారాల రికార్డును సృష్టించగలదా లేదా? ప్రస్తుత షేరు ధర, 52 వారాల రికార్డు గరిష్ట ధర మధ్య కేవలం రూ.70 తేడా మాత్రమే.ద

నిపుణుల అభిప్రాయం ప్రకారం, కంపెనీ త్రైమాసిక ఫలితాలు రాబోతున్నాయి. దీనిలో మెరుగైన గణాంకాలను చూడవచ్చు. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు పెరగవచ్చు.

### ఒక నెలలో 20% పెరుగుదల:

గత ఒక నెలలో పతంజలి ఫుడ్స్ షేర్లు మంచి పెరుగుదలను చూశాయి. డేటా ప్రకారం, ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత ఒక సంవత్సరంలో కంపెనీ పెట్టుబడిదారులకు దాదాపు 21 శాతం రాబడిని ఇచ్చింది.

### ఆ కంపెనీ కొత్త రికార్డు సృష్టిస్తుందా?

ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కంపెనీ స్టాక్ కొత్త రికార్డును సృష్టిస్తుందా? ఎందుకంటే పతంజలి ఫుడ్స్ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయికి చాలా దగ్గరగా కనిపిస్తుంది. డేటాను పరిశీలిస్తే, కంపెనీ 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,030. కంపెనీ స్టాక్ సెప్టెంబర్ 4, 2024న ఈ సంఖ్యను తాకింది. ప్రస్తుత షేరు ధర రికార్డు గరిష్ట స్థాయికి దాదాపు రూ.70 దూరంలో ఉంది. అంటే 52 వారాల రికార్డును బద్దలు కొట్టడానికి కంపెనీ షేర్లు ఇంకా 5 శాతం పెరగాలి.

# దేశంలో అత్యంత చెత్తగా ఉండే రైళ్ల గురించి మీకు తెలుసా..?




ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? ఆర్టీసి బస్సుల్లో ఎంత చెత్తవేసినా, ఎంతలా పాడుచేసిన నిమిషాల్లోనే క్లీన్ చేసుకోవచ్చు. కానీ రైళ్లు ఇలాకాదు.. పదుల సంఖ్యలో బోగీలు ఉంటాయి. ఒకేసారి వేల మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులలో బాధ్యత కొరవడితే రైళ్లన్ని చెత్తగా మారుటాయి. భారత రైల్వే ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? అనే సందేహం వస్తుంటుంది. మరి అలాంటి మురికి రైళ్లు ఏవో తెలుసుకుందాం.. ఈ రైలు మురికిగా ఉంటుంది. చాలా మంది ప్రయాణికులు దాని పరిశుభ్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023 లో రైల్వేలకు పరిశుభ్రతకు సంబంధించి 61 ఫిర్యాదులు వచ్చాయి. మీరు ఈ రైలులో టికెట్ బుక్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే ఆలోచించడం చాలా ముఖ్యం. ఈ రైలు ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుండి బీహార్‌లోని జోగ్ బాని రైల్వే స్టేషన్ మధ్య రాకపోకలు సాగిస్తుంటుంది.

**సహార్సా అమృత్‌సర్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్:**

బీహార్ పంజాబ్ వంటి ప్రధాన రాష్ట్రాలను కలిపే కీలకమైన రైళ్లలో ఇది ఒకటి. ఈ రైలులో చాలా సౌకర్యాలు లేవు. రైళ్లలో కనీస సదుపాయాలు సైతం ఉండవు. మురికి టాయిలెట్లు, మురికి క్యాబిన్లు వంటివి దర్శనమిస్తుంటాయి. ఈ రైళ్లలో ప్రయాణిస్తుంటే మురికి సీట్లలో కూర్చున్నట్లు ఉంటుంది. ఈ రైలులో ప్రయాణికులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం కనిపిస్తుంటుంది. నాన్ స్టాప్‌గా ప్రయాణించే ఈ రైలులో శుభ్రం చేయడానికి కనీసం సమయం ఉండదు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది.

**మాతా వైష్ణో దేవి-బాంద్రా స్వరాజ్ ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు కూడా మురికి రైళ్ల జాబితాలో చేరింది. ఎందుకంటే ఈ రైలులోని శుభ్రత గురించి చాలా మంది ఫిర్యాదు చేశారు. ముంబై నుంచి జమ్మూకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయానికి రాకపోకలు రైలులో ఎంతో మంది యాత్రికులు ప్రయాణిస్తుంటారు.

**ఫిరోజ్‌పూర్-అగర్తలా త్రిపుర సుందరి ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ నుంచి త్రిపురలోని అగర్తల మధ్య నడుస్తుంది. ఈ రైలు కూడా మురికిగా ఉంటుంది. దీనిపై కూడా ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి. ఈ రైలులో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. ఇందులో ప్రయాణిస్తుంటే మునికిలో కూర్చున్నట్లు ఉంటుంది. సీట్లు అన్ని కూడా మురికిగా ఉంటాయి.

**అజ్మీర్ జమ్ము తావి పూజ ఎక్స్‌ప్రెస్:**

రాజస్థాన్‌లోని అజ్మీర్ నుండి జమ్మూ కాశ్మీర్ లోని జమ్ముతావి వరకు నడిచే ఈ సూపర్ ఫాస్ట్ ట్రైన్ మూడు నాలుగు రాష్ట్రాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పైగా ప్రయాణం చేస్తుంది.

# మహిళలకు గుడ్‌న్యూస్.. ఒక్క రోజులోనే భారీగా పతనమైన బంగారం ధర..




ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు.. ఆగకుండా పరుగులు పెడుతున్న బంగారం ధర లక్ష దాటేసింది. అయితే నిన్న తులం బంగారంపై రూ.1040 వరకు పెరిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జూలై 24న మధ్యాహ్నం సమయానికి భారీగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల తులం బంగారం పై ఏకంగా 1360 రూపాయలు తగ్గింది. నిన్న తులం ధర లక్షా 2,330 రూపాయలు ఉండగా, ఈ రోజు లక్షా 970 రూపాయలకు దిగి వచ్చింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 1250 రూపాయలు తగ్గి ప్రస్తుతం 92,550 రూపాయలకు చేరుకుంది. ఇక వెండి విషయానికొస్తే వెయ్యి రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 18 వేల రూపాయలకు చేరుకుంది. అయితే ఇటీవల నుంచి బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇది సాధారణ కుటుంబాలకు పెద్ద తలనొప్పిగా మారింది. పెళ్లిళ్లు, ఇతర వేడుకలకు బంగారం కొనాలంటేనే సామాన్యులకు పెద్ద సవాలుగా మారిపోయింది. అయితే ఇప్పుడు కొంత ఊరట వచ్చింది. అయినా తులం ధర లక్ష రూపాయలకుపైనే ఉంది. గత కొద్ది రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు ఈ రోజు కాస్త తగ్గిపోయాయి.

### ఇప్పట్లో బంగారం కొనడం మంచిదేనా?

మీరు పెళ్లిళ్లు, భవిష్యత్ పెట్టుబడి, ఉంగరాలు, గిఫ్ట్‌లు వంటి విషయాలకు బంగారం కొనాలని ప్లాన్ చేస్తే ప్రస్తుతం ఉన్న ధరలు మంచి అవకాశమే అని చెప్పొవచ్చు. ఎందుకంటే ఇవి తాత్కాలిక తగ్గుదలలు కావచ్చు. త్వరలోనే మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు:**

ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు కూడా ఈ ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ఎనర్జీ సెక్టార్లలో ఉపయోగం, ఒక ప్రధాన కారణంగా మారింది.

# రూ.6.29 లక్షలకే 7 సీటర్స్ కారు.. 6 ఎయిర్ బ్యాగ్స్, బిగ్ స్క్రీన్, అత్యంత చౌకైన కారు!









కొత్త ట్రైబర్‌లో కంపెనీ పూర్తిగా తాజా క్యాబిన్ అనుభవాన్ని అందించడానికి అనేక మార్పులు చేసింది. బ్రాండ్ ఈ కారులో కొత్త లోగోతో స్టీరింగ్ వీల్‌తో కొత్త లేఅవుట్‌ను పరిచయం చేస్తోంది. క్యాబిన్‌లో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతు ఇచ్చే 8-అంగుళాల టచ్‌స్క్రీన్.. ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ తన చౌకైన 7-సీట్ల కారు 'రెనాల్ట్ ట్రైబర్' కొత్త ఫేస్‌లిఫ్ట్ మోడల్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. దాదాపు 6 సంవత్సరాల తర్వాత ఈ కాంపాక్ట్ కి ఒక ప్రధాన అప్‌డేట్ లభించింది. గతంలో ఈ కారును చిన్న అప్‌డేట్‌లతో పరిచయం చేస్తోంది. ఆకర్షణీయమైన లుక్స్, అధునాతన లక్షణాలతో కూడిన కొత్త ట్రైబర్ ధరను రూ. 6.29 లక్షల నుండి రూ. 8.64 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య నిర్ణయించారు. ఈ కారును కంపెనీ మొత్తం 4 వేరియంట్లతో మార్కెట్లో విడుదల చేసింది. దీని బేస్ వేరియంట్ ఆథెంటిక్ ధర రూ. 6.29 లక్షలు. ఇందులో కొన్ని ప్రాథమిక ఫీచర్లు ఉన్నాయి. రెండవ వేరియంట్ ఎవల్యూషన్ ధర రూ. 7.24 లక్షలు, మిడ్ వేరియంట్ టెక్నోలో మరికొన్ని ఫీచర్లు అందించింది. దీని ధర రూ. 7.99 లక్షలు. ఇది కాకుండా, టాప్ వేరియంట్ ఎమోషన్ ధర రూ. 8.64 లక్షలు.

### ఈ కారు మునుపటి మోడల్ కంటే ఖరీదైనది:

కొత్త అప్‌డేట్‌లు, ఫీచర్లలో చేసిన మార్పుల తర్వాత కారు ధరలో స్వల్ప పెరుగుదల ఉంది. మునుపటి మోడల్ రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై టాప్ వేరియంట్‌కు రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. అంటే వేరియంట్‌ను బట్టి దీని ధర రూ. 14,000 నుండి రూ. 41,000 వరకు పెరిగింది. రెనాల్ట్ కొత్త ట్రైబర్‌లో అనేక కాస్మెటిక్ మార్పులు, కొత్త ఫీచర్లు ఉన్నాయి. ఇవి ముఖ్యంగా ఏదైనా ఫేస్‌లిఫ్ట్ మోడల్‌లో కనిపిస్తాయి. అందుకే కొత్త రెనాల్ట్ ట్రైబర్ ఎలా ఉందో చూద్దాం.

**అద్భుతమైన డిజైన్:**

రెనాల్ట్ ట్రైబర్ ఫేస్‌లిఫ్ట్ దాని మునుపటి మోడల్‌తో పోలిస్తే పూర్తిగా కొత్త డిజైన్‌తో వస్తుంది. దీనికి కొత్త ఫ్రంట్ ఫేస్ ఉంది. దీనిలో కొత్త ఫీచర్స్ కనిపిస్తాయి. హెడ్‌లైట్‌ల కోసం కొత్త డిజైన్, అదే యూనిట్‌లో అమర్చిన లు వంటివి దీన్ని మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. కంపెనీ ఈ కారును పూర్తిగా కొత్త లోగో, కొత్త ఫ్రంట్ గ్రిల్‌తో పరిచయం చేసింది. ఈ కారు బంపర్ కోసం కొత్త డిజైన్‌ను ఏర్పాటు చేసింది. రెండు వైపులా సిల్వర్ సరౌండింగ్, ఫాగ్ ల్యాంప్‌లతో ఉంటుంది. సైడ్ ప్రొఫైల్ విషయానికి వస్తే ఈ కొత్తగా డిజైన్ చేయబడిన 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, క్రోమ్‌కు బదులుగా గ్లాస్ బ్లాక్ డోర్ హ్యాండిల్స్‌ను పొందుతుంది. వెనుక భాగంలో స్మోక్డ్ టెయిల్-లైట్‌లతో పాటు కొత్త బ్లాక్-అవుట్ ట్రిమ్ జోడించింది. ఇది లెటరింగ్ స్థానంలో కొత్త రెనాల్ట్ డైమండ్ మోటిఫ్‌ను కూడా పొందుతుంది. ఇది ఇప్పుడు టెయిల్‌గేట్ దిగువకు మార్చింది.

**రెనాల్ట్ ట్రైబర్ క్యాబిన్:**

కొత్త ట్రైబర్‌లో కంపెనీ పూర్తిగా తాజా క్యాబిన్ అనుభవాన్ని అందించడానికి అనేక మార్పులు చేసింది. బ్రాండ్ ఈ కారులో కొత్త లోగోతో స్టీరింగ్ వీల్‌తో కొత్త లేఅవుట్‌ను పరిచయం చేస్తోంది. క్యాబిన్‌లో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతు ఇచ్చే 8-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ నలుపు, బూడిద రంగుతో ఉంది.

**6 ఎయిర్‌బ్యాగ్స్:**

ఈ కారులో క్రూయిజ్ కంట్రోల్, ఆటో వైపర్లు, ఆటో హెడ్‌ల్యాంప్‌లు, ఆటో ఫోల్డ్ అవుట్ రియర్ వ్యూ మిర్రర్లు , మరెన్నో ఉన్నాయి. భద్రతా పరంగా స్టాండర్డ్‌గా 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ బ్రేకింగ్ డిస్ట్రిబ్యూషన్ తో యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు మొదలైనవి ఉన్నాయి. ఈ ఫీచర్స్ అన్ని కూడా నాలుగు వేరియంట్లలో అందుబాటులో ఉంటాయి.

**ఇంజిన్, పనితీరు:**

ఈ కారు ఇంజిన్ మెకానిజంలో కంపెనీ ఎటువంటి మార్పులు చేయలేదు. ఈ కారులో మునుపటిలాగే 1-లీటర్, 3-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఈ ఇంజన్ 72 పవర్, 96 % టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇదే ఇంజన్ కిగర్ లో కూడా అందుబాటులో ఉంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా (ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్) తో జత చేసింది.

# ఫోన్‌కు ప్రాణం పోసేందుకు పవర్‌ఫుల్ బ్యాటరీ.. ధర కేవలం రూ.7699.. అదరగొట్టే ఫీచర్స్!




మార్కెట్లో రోజుకో స్మార్ట్ ఫోన్ విడుదలవుతోంది. తక్కువ ధరల్లోనే ఎక్కువ ఫీచర్స్ ఉండే ఫోన్‌లను పోటాపోటీగా విడుదల అవుతున్నాయి. ఇక రియల్‌మి నుంచి సరికొత్త ఫోన్ కూడా మార్కెట్లో ఉంది. బడ్జెట్ ధరల్లో ఎక్కువ ఫీచర్స్, సన్నని ఫోన్ అందుబాటులో ఉంది.. మీరు రూ.9,000 బడ్జెట్‌లో కొత్త 5% స్మార్ట్‌ఫోన్ కోసం చూస్తున్నట్లయితే ఈ ధర పరిధిలో మీకు ఫోన్ లభిస్తుంది. ఫోన్ ధర తక్కువగా ఉంటే ఫీచర్లు కూడా తక్కువగా ఉంటాయని మీరు అనుకోవచ్చు. కానీ అది నిజం కాదు. ఈ ఫోన్‌కు ప్రాణం పోసేందుకు కంపెనీ శక్తివంతమైన 6300% బ్యాటరీ, రివర్స్ ఛార్జ్ సపోర్ట్, మిలిటరీ గ్రేడ్ స్ట్రాంగ్ బాడీ, ఫీచర్లను అందించింది. ఈ ఫోన్ ధర ఎంత? ఈ ఫోన్ ఏ స్మార్ట్‌ఫోన్‌లతో పోటీ పడుతుందో తెలుసుకుందాం.

### భారతదేశంలో Realme C71 5G ధర:

ఈ ఫోన్‌లో రెండు వేరియంట్‌లు ఉన్నాయి. 4GB/64GB kþ¼'sCÙ, 6GB/128GB. 4GB వేరియంట్ ధర రూ.7699, 6%+దీ% వేరియంట్ ధర రూ.8699. ఈ ఫోన్‌ను కంపెనీ వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌ల నుండి కొనుగోలు చేయవచ్చు. ఈ శ్రేణిలోఈ బడ్జెట్ ఫోఙ REDMI A4 5G, Samsung Galaxy F06 5G, POCO C75 5G, LAVA Yuva 5G వంటి ఫోన్‌లతో పోటీపడుతుంది.

స్క్రీన్: ఈ సరసమైన ఫోన్ 90%తో 6.74-అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది 568 పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది.

**చిప్‌సెట్:** ఈ హ్యాండ్‌సెట్‌లో యూనిసోక్ 7250 ప్రాసెసర్‌తో వస్తుంది. వేరియంట్ 12% వరకు వర్చువల్ ని అందిస్తుంది. కెమెరా: వెనుక భాగంలో 50% కెమెరా, ముందు భాగంలో 5% సెల్ఫీ సెన్సార్ ఉన్నాయి. ఈ ఫోన్‌లో మీరు క్లియర్ ఫేస్, ఎరేజర్, డ్యూయల్ వ్యూ వీడియో, ప్రో మోడ్ వంటి లక్షణాలను పొందుతారు.

బ్యాటరీ: ఫోన్‌కు శక్తినివ్వడానికి 6300%హెూహ్హ% బ్యాటరీ అందించబడింది. ఇది 45%ఔ% వైర్డు, 6% రివర్స్ ఛార్జ్ సపోర్ట్ వంటి లక్షణాలతో వస్తుంది. ఫోన్ బ్యాటరీ 50 శాతం ఛార్జ్ కావడానికి దాదాపు 36 నిమిషాలు పడుతుంది.

# మెంతులను ఇలా వాడారంటే..100 ఏళ్లు మీ గుండె సేఫ్..! తప్పక తెలుసుకోండి..







మెంతులతో ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అనేక వైద్య పరిశోధనలు సైతం మెంతులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నాయి.. ముఖ్యంగా రాత్రి పూట నీళ్లల్లో నానబెట్టిన మెంతి నీరు ఉదయాన్నే తీసుకుంటే ఫలితాలు అధికంగా ఉంటాయట. అయితే, మెంతులను తినేందుకు ఇంతకంటే మెరుగైన, శక్తివంతమైన పద్ధతి మరొకటి ఉందని చెబుతున్నారు. అదేంటంటే.. మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల అమోఘమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని చెబుతున్నారు. ఆ సీక్రెట్స్ ఏంటో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే..ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్లాసుడు మెంతి నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఇది ఫాలో అవుతున్నారు కూడా. పరగడుపునే ఈ నీటిని తీసుకోవటం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా హెల్ప్ అవుతుంది. అయితే పోషకాహార నిపుణుల ప్రకారం.. అదే మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు.

సాధారణంగా మెంతులు చేదుగా ఉంటాయి. కానీ వాటిని నెయ్యిలో దోరగా వేయించడం వల్ల ఆ చేదుదనం చాలా వరకు తగ్గిపోతుందట. పైగా వీటికి చక్కటి సువాసన వస్తుంది. ఇలా వేయించిన మెంతులకు మంచి రుచి పెరగడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని చెబుతున్నారు. మెంతులలో మంచి ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని నెయ్యితో వేయించినప్పుడు నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేయించిన మెంతులను పాలలో కలపడం వల్ల ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నెయ్యితో కలిపి తీసుకున్నప్పుడు ఈ గుణం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. నెయ్యితో కలిసినప్పుడు ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వేయించిన మెంతులు పాలతో కలపడం వల్ల అదనపు ప్రయోజనాలు అందుతాయి. పాలు కడుపులో మంట, అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మెంతులు పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తే, పాలు కడుపుకు చల్లదనాన్నిస్తాయి. ఈ రెండింటి కలయిక జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. ఈ మిశ్రమం శరీరంలో పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఇందుకోసం ఒక టీస్పూన్ మెంతులను కొద్దిగా నెయ్యిలో దోరగా వేయించి, వాటిని ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో కలుపుకుని రాత్రి పడుకునే ముందు లేదా ఉదయం తాగవచ్చు.

# రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తే బీ అలర్ట్ మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్టే..!



రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. మన శరీరాన్ని శుభ్రంగా ఉంచడానికి పనిచేసే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే.. దాని ఎఫెక్ట్ రాత్రిపూట స్పష్టంగా కనిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట మన శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలు మన మూత్రపిండాలు ఆరోగ్యంగా లేవని చెప్పటానికి సంకేతాలు అంటున్నారు. అలాంటి లక్షణాల గురించి మనం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే..ఒక్కోసారి మనం చేసే చిన్న నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేసినప్పుడే మనం ఆరోగ్యం ఉండేందుకు దోహదపడుతుంది. లేదంటే..ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటున్నారు నిపుణులు. మీ కిడ్నీ సమస్యల్లో ఉందని చెప్పే కొన్ని సంకేతాలను ఇక్కడ చూద్దాం..

మీరు ఉదయం లేదా అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు మీ కాళ్ళు వాపుగా ఉంటే జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారను. ఎందుకంటే..మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. రాత్రిపూట మేల్కొని తరచుగా బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావడం కూడా సాధారణ విషయం కాదని అంటున్నారు. రెండు నుండి మూడు గంటలకు లేస్తుంటే, మూత్రపిండాలు సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని సంకేతం కావచ్చు అంటున్నారు. రాత్రి బాగా నిద్రపోయినా మీరు రోజంతా తల తిరుగుతున్నట్లు, నిరంతరం అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లు అనిపిస్తే మీ మూత్రపిండాలు మీ శరీరం నుండి టాక్సిన్స్ తొలగించలేకపోతున్నాయని అర్థం.

మూత్రపిండాలు తమ పనిని చేయడంలో విఫలమైనప్పుడు శరీరంలో ద్రవం పేరుకుపోతుంది. ఇది ఊపిరితిత్తులకు చేరుతుంది. నిద్రలో ఈ సమస్య గుర్తించదగినదిగా మారుతుంది. రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

# పైనాపిలే కదా అని తీసిపారేయకండి.. ప్రయోజనాలు తెలిస్తే షాకవుతారు!



ఫైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఫైనాపిల్ పండు, జీర్ణక్రియకు సహాయం చేయడం నుండి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే, ఈ పండులో విటమిన్ సి, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. పరిశోధనలన్నీ క్యాన్సర్‌తో పోరాడటానికి, మీ చర్మం మెరుపును పెంచడంలో ఇది ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నాయి. దాని మరిన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

## పైనాపిల్ ప్రయోజనాలు ఏమిటి?

విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా: పైనాపిల్ పండులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం రోజువారీ పనితీరుకు అవసరం. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్సెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం, పైనాపిల్స్‌లో ఫైబర్, పొటాషియం, కాల్షియం కూడా తగిన మొత్తంలో ఉంటాయి. అందుకే దీన్ని తీసుకోవడం చాలా మంచిది. పైనాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి: మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాంటీఆక్సిడెంట్లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కణాల నష్టంతో పోరాడుతుంది. అలాగే తీవ్రమైన వ్యాధుల నుండి రక్షిస్తుంది. అందుకే మీరు మీ ఆహారాన్ని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోవడానికి ఈ పండును తినవచ్చు. జీర్ణక్రియలో సహాయాలు: పైనాపిల్ పండు మరొక ప్రయోజనం ఏమిటంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది: పైనాపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి పైనాపిల్ పండు మంచి ఔషధం.

క్యాన్సర్ నివారించవచ్చు: పైనాపిల్ తినడం వల్ల క్యాన్సర్ నివారించవచ్చు. ఎందుకంటే చాలా క్యాన్సర్లు ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వస్తాయి. పైనాపిల్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించే గుణం ఉంది. తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందుకే క్యాన్సర్ చికిత్సకు కూడా దీన్ని ఉపయోగిస్తారని అధ్యయనం చెబుతోంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పిని తగ్గించే లక్షణాలు: పైనాపిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున, ఇది నొప్పిని తగ్గిస్తుంది. ఫుడ్స్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పికి చికిత్స చేయడానికి పైనాపిల్ మంచిదని పేర్కొంది. ఇది వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇది ఋతు నొప్పిని కూడా తగ్గిస్తుంది. కానీ ఋతు చక్రం మొదటి మూడు రోజులలో తీసుకోవాలి. ఆరోగ్యకరమైన చర్మం మీ సొంతం అవుతుంది: పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించండి.

# ఉదయాన్నే జీలకర్ర నీరు తాగితే ఎలాంటి లాభాలు ఉంటాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు!



జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం.. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది అందరి ఇళ్లలో ప్రతి వంటగదిలో అందుబాటులో ఉంటుంది. జీలకర్ర అనేది ప్రతి వంటల్లో ఉపయోగిస్తుంటారు. దీని వల్ల ఆహారం రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం. జీలకర్ర నీటిని ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని అనేక వ్యాధులు నయమవుతాయి. బలహీనమైన శరీరాన్ని బలోపేతం చేయడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని రోజూ తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. జీలకర్రలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ వ్యాధిని నయం చేయడంలో మీకు చాలా సహాయపడుతుంది. మీరు ప్రతిరోజూ ఉదయం తప్పనిసరిగా జీలకర్ర నీటిని తాగాలి. ఇది శరీరంలో వాపులను తగ్గించడానికి కూడా పనిచేస్తుంది. ఇది మాత్రమే కాదు, వివిధ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో ఇది చాలా సహాయపడుతుంది. అలాగే శరీరంలోని మురికిని తొలగిస్తుంది. చాలా మందికి శ్వాస సంబంధిత సమస్యలు చాలా ఉన్నాయి. మీరు ఖాళీ కడుపుతో ప్రతిరోజూ జీలకర్ర నీటిని తాగితే, మీరు శ్వాస ఆరోగ్యానికి సంబంధించిన అనేక సమస్యల నుండి బయటపడవచ్చు. శ్వాసకోశంలో ఉపశమనం కలిగించవచ్చు. మీరు దాని నీటిని చాలా వేడిగా తాగాల్సిన అవసరం లేదు. మీరు దానిని గోరువెచ్చగా మాత్రమే తాగాలి. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్ పదార్థాలు ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత ఈ నీటిని తాగాలి.

# కామెర్లు వచ్చినప్పుడు కళ్ళు, గోర్లు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయి? కారణం ఇదే



కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష.. కామెర్లు ఒక సాధారణ ఆరోగ్య సమస్య. ఇది సోకినప్పుడు శరీరంలో పసుపు రంగు కనిపించడం ప్రారంభమవుతుంది. దీని ప్రభావం కళ్ళ నుండి గోళ్ళ వరకు కనిపిస్తుంది. వాటిని విస్మరించడం వల్ల కొన్నిసార్లు శరీరంలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కామెర్లు వచ్చిన తర్వాత కళ్ళు, గోళ్ళు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయో తెలుసుకుందాం. ఈ లక్షణాలను చూసిన తర్వాత మనం ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి?

### అందుకే పసుపు రంగు కనిపిస్తుంది

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బిలిరుబిన్ ఎర్ర రక్త కణాలలో కనిపిస్తుంది. శరీరంలో అప్పుడప్పుడు ఎర్ర రక్త కణాలు ఏర్పడి చనిపోతాయి. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయడానికి పనిచేస్తుంది. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష ద్వారా గుర్తిస్తారు.

### ఈ లక్షణాలు కనిపిస్తాయి

కళ్ళు, గోర్లు, మూత్రం పసుపు రంగులోకి మారడం
చర్మం పసుపు రంగులో కనిపిస్తుంది
ఆకలి లేకపోవడం
వికారం
ఏమీ తినాలని అనిపించకపోవడం
కడుపు నొప్పి
అలసిపోయినట్లు అనిపిస్తుంది
బరువు తగ్గడం
ప్రారంభ దశలో వైరల్ జ్వరం సమస్య
చలిగా అనిపిస్తుంది
కడుపు నొప్పి
టారీ బ్లాక్ కలర్ స్టూల్స్
ఇలా మిమ్మల్ని మీరు రక్షించుకోండి:
కలుషితమైన ఆహారాన్ని నివారించండి
మద్యం సేవించవద్దు
మరిగించిన నీరు తాగాలి.
నూనె పదార్థాలను నివారించండి
కారంగా ఉండే ఆహారానికి దూరంగా ఉండండి
భోజనం చేసేటప్పుడు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.
మీకు ఏవైనా లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించండి
కామెర్లు కారణంగా వచ్చే సమస్యలు
హెపటైటిస్ ఎ, బి, సి, డి, ఇ వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల ఈ సమస్య రావచ్చు.
పారాసెటమాల్ వంటి కొన్ని మందుల అధిక మోతాదు వల్ల ఇది జరగవచ్చు.
విషపూరిత పుట్టగొడుగుల వంటి విష పదార్థాల వినియోగం వల్ల ఇది జరగవచ్చు.
ఈ పరిస్థితి గిల్బర్ట్ సిండ్రోమ్, డుబిన్-జాన్సన్ సిండ్రోమ్ మొదలైన పుట్టుకతో వచ్చే రుగ్మతల వల్ల తలెత్తవచ్చు.
పిత్త వాహిక లేదా పిత్తాశయ రాళ్ళు అడ్డుకోవడం వల్ల కూడా కామెర్లు వస్తాయి.
కాలేయ క్యాన్సర్

### ఇది కాలేయాన్ని దెబ్బతీస్తుందా?

కామెర్లు కాలేయాన్ని దెబ్బతీస్తాయి. ఈ వ్యాధికి కారణాన్ని తెలుసుకోవడం ముఖ్యం. కాలేయం సరిగ్గా పనిచేయలేనప్పుడు బిలిరుబిన్ శరీరం నుండి బయటకు రాదు. శరీరంలో దాని స్థాయి పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో కామెర్లతో పాటు ముదురు మూత్రం, తేలికపాటి మలం, అలసట, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే, అది కాలేయం దెబ్బతిన్నట్లు సంకేతం కావచ్చు.

# పుస్తక సమీక్ష




ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సకాలంలో వర్షం పడితే రైతులకు సంబరం. ఏ కారణంతోనైనా వరుణుడు అలిగితే రైతుల కంట్లో కన్నీళ్ల ధారలే. వర్షచ్ఛాయ ప్రాంతం కావడంతో ఈ జిల్లాలో వాన కోసం కళ్లలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తుంటారు. గంగుల నరసింహారెడ్డి ‘వాన కురిసింది’ కథా నేపథ్యం ఈ వాతావరణమే. ఈ కథలో రైతు అనంతరెడ్డి తన పంటకు అదునైన వానకోసం ఎదురుచూస్తుంటాడు. ఇల్లేమో వానొస్తే కురిసే మట్టిమిద్దె. కూతురు, అల్లుడు తొలిరాత్రి సందర్భంలో వానజల్లు మొదలవుతుంది. ఓవైపు ఇల్లు కురుస్తుంటుంది. దీంతో ఆ కొత్తజంట వాన కురవడమే ముఖ్యమని తమ సమాగమాన్ని వాయిదా వేసుకుంటుంది. రైతు సంతోషమే ప్రధానమని చాటుతుందీ కథ. ఈ సంకలనంలోని మరో 13 కథలు.. దేనికవే ప్రత్యేకం. రాత్రివేళ ఎన్నో భయాల మధ్య సమాజంలో ఓ వివాహితకు భద్రత కలిగినా, ఇంట్లో భర్త అనుమానించిన వైనం ‘కుళ్లిన సంఘం’లో కనిపిస్తుంది. పల్లెల్లో కులాధిపత్యం నీడన బడుగుల బాధలను ‘ప్రశ్న’ కళ్లకు కడుతుంది. బ్యాంకులిచ్చే చాలీచాలని రుణాలతో చిన్న రైతులకు ఎదురయ్యే విపత్కర పరిస్థితిని ‘ఏ లోన్ స్టోరీ’ వివరిస్తుంది. పిరికితనానికి, మంచితనానికి మధ్య తేడాను ‘రాముడు మంచి బాలుడు’ తేటతెల్లం చేస్తుంది. ‘ఒడిబియ్యం’ మనుషుల మధ్య అనుబంధాలే ముఖ్యమని చాటుతుంది. ‘కొనుక్కోవాలి’ కథ వృద్ధులైన తల్లిదండ్రులు పిల్లల ఆప్యాయతను ఎలా పొందాలో వెల్లడిస్తుంది. వృద్ధాశ్రమం నుంచి సొంతూరు వెళ్లిన మనిషి తన మిత్రులతో ఆనందంగా గడపడానికి ఏ నిర్ణయం తీసుకున్నాడో ‘శిథిల సంధ్యలో చిరుదీపం’ తెలుపుతుంది. గంగుల నరసింహారెడ్డి వివిధ సందర్భాల్లో రాసిన ఈ కథలు పాఠకుల్లో మంచిని పెంచేలా సాగుతాయి.

# స్పోర్ట్స్

## 8ఏళ్ల తర్వాత తొలి వికెట్- భారత్?తో మ్యాచ్?లో ఇంగ్లాండ్ బౌలర్ రేర్ ఫీట్?



### భారత్- ఇంగ్లాండ్ నాలుగో టెస్టు- తొలి రోజే అరుదైన ఘనత సాధించిన ఇంగ్లిష్ బౌలర్

2025 : మాంచెస్టర్ వేదికగా భారత్- ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్టులో తొలి రోజు టీమ్ఇండియా ఆట ముగిసేసరికి 4 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. క్రీజులో ప్రస్తుతం ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా (19 పరుగులు), శార్దూల్ ఠాకూర్ (19) ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ తొలి రోజే అరుదైన ఘనత నమోదైంది. ఇంగ్లాండ్? బౌలర్ ఒకే ఒక్క వికెట్ తీసి రేర్ ఫీట్ నమోదు చేశాడు.

**ఘన ఆరంభం**

ఓపెనర్లు యశస్వీ జైశ్వాల్- కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్?ను ఘనంగా ఆరంభించారు. నికడగా ఆడుతూ పరుగులు సాధించారు. దీంతో తొలి సెషన్ భారత్?దే అయ్యింది. టీమ్ఇండియా 78-0తో లంచ్?కు వెళ్లింది. ఆ తర్వాత టీమ్ఇండియా ఇన్నింగ్స్ గాడి తప్పింది. రెండో సెషన్?లో మూడు కీలక వికెట్లు కోల్పోయింది. జట్టు స్కోర్ 94 పరుగుల వద్ద రాహుల్?ను వోక్స్ ఔట్ చేశాడు. మరోవైపు నిలకడగా ఆడుకున్న మరో ఓపెనర్ జైస్వాల్ హాఫ్ సెంచరీ కంప్లీట్ చేసుకున్నాడు. అయితే అతడు క్రీజులో కుదురుకున్న సమయంలో 40.1 ఓవర్ వద్ద లియామ్ డాసన్? బౌలింగ్?లో జైస్వాల్ క్యాచౌట్?గా పెవిలియన్ చేరాడు. డాసన్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయిన జైస్వాల్, స్లిప్?లో హ్యారీ బ్రూక్?కు చిక్కాడు. దీంతో 58 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద జైస్వాల్ పెవిలియన్?కు చేరాడు.

**8 ఏళ్ల తర్వాత**

అయితే ఇంగ్లాండ్ బౌలర్ షోయబ్ బషీర్ గాయపడడంతో సిరీస్ నుంచి దూరమయ్యాడు. అతడు మూడో టెస్టులో గాయపడ్డాడు. దీంతో బషీర్ స్థానంలో ఇంగ్లాండ్ లియామ్ డాసన్?ను జట్టులోకి తీసుకుంది. అయితే డాసన్ 2016 డిసెంబర్?లో చెన్నైలో భారత్- ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్?తో టెస్టు అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాది జూలైలో దక్షిణాఫ్రికాతో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. అదే అతడికి ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఆ తర్వాత జట్టుకు దూరమైన డాసన్ తాజాగా ఈ సిరీస్?లో ఎంపికయ్యాడు.

**జైస్వాల్ వికెట్ తీసిన ఆనందంలో ఇంగ్లాండ్ ప్లేయర్లు (**

అలా దాదాపు 8 ఏళ్ల తర్వాత జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన డాసన్ తొలి రోజే జైస్వాల్ వికెట్ పడగొట్టి ఇంగ్లాండ్?కు బ్రేక్ ఇచ్చాడు. ఈ లెక్కన దాదాపు 3000 రోజుల తర్వాత టెస్ట్ క్రికెట్లో వికెట్ తీసిన తొలి ఆటగాడిగా నిలిచాడు. అలా డాసన్ అరుదైన ఫీట్ సాధించాడు. మరోవైపు, యంగ్ బ్యాటర్ సాయి సుదర్శన్ (61 పరుగులు) రాణించాడు. కెప్టెన్ శుభ్?మన్? గిల్? 12 పరుగుల వద్ద స్టోక్స్ బౌలింగ్?లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. తర్వాత రిషభ్ పంత్ (38 పరుగులు) గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్?గా క్రీజును వీడాడు.

## చరిత్ర సృష్టించిన రిషభ్ పంత్ - రోహిత్, ధోనీ రికార్డ్స్ బ్రేక్



### భారత్ ఇంగ్లాండ్ నాలుగో టెస్టు- వరల్డ్ రికార్డ్ కొట్టిన పంత్



మాంచెస్టర్ టెస్టులో తొలి రోజు ఆటను టీమ్ఇండియా మెరుగైన స్థితిలోనే ముగించింది. టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన భారత్ తొలి ఆట ముగిసేసరికి 264- 4తో నిలిచింది. క్రీజులో రవీంద్ర జడేజా (19 పరుగులు), శార్దూల్ ఠాకూర్ (19 పరుగులు) ఉన్నారు. ఇక రెండో రోజు ఆల్?రౌండర్లిద్దరూ క్రీజులో కుదురుకొని నిలబడితే టీమ్ఇండియాకు మంచి స్కోర్ లభిస్తుంది.

**ఘనంగా ఆరంభించి**

ఓపెనర్లు జైశ్వాల్- రాహుల్ జోడీ ఇన్నింగ్స్?ను ఘనంగా ఆరంభించింది. ఈ ఇద్దరు నిలకడగా ఆడడంతో తొలి సెషన్?లో భారత్?దే పైచేయి అయ్యింది. ఫలితంగా భారత్ 78-0తో లంచ్?కు వెళ్లింది. అయితే లంచ్ బ్రేక్ తర్వాత జట్టు స్కోర్ 94 పరుగుల వద్ద రాహుల్ వికెట్ పడింది. 46 పరుగులు చేసిన అతడు క్రిస్ వోక్స్ బౌలింగ్?లో క్యాచౌట్?గా వెనుదిరిగాడు.

**చకచకా మూడు వికెట్లు**

తొలి సెషన్? ఘనంగా ఆరంభించిన భారత్, రెండో సెషన్?లో చకచకా 3 వికెట్లు కోల్పోయింది. 94 పరుగుల వద్ద రాహుల్ ఔట్ కాగా, జట్టు స్కోరు 140కి చేరుకునే సమయానికి గిల్, జైస్వాల్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దీంతో 140-3తో నిలిచింది.

**పంత్- సుదర్శన్ జోడీ**

గిల్ ఔటైనాక క్రీజులోకి వచ్చిన పంత్ సాయి సుదర్శన్?తో జత కట్టాడు. ఈ ఇద్దరూ స్ట్రైక్ రొటేట్ చేసుకుంటూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే పంత్ కాస్త దూకుడుగా ఆడాడు. 48 బంతుల్లోనే 37 పరుగులు చేశాడు. అయితే గాయం కారణంగా పంత్ మైదానం వీడాల్సి వచ్చింది. కానీ, అప్పటికే పంత్ పలు అరుదైన రికార్డులు సాధించాడు.

**పంత్ వరల్డ్? రికార్డు**

ఈ మ్యాచ్?లో పంత్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. ఇంగ్లాండ్? గడ్డపై టెస్టుల్లో 1000 పరుగులు బాదిన తొలి విదేశీ వికెట్ కీపర్, బ్యాటర్?గా పంత్ రికార్డు సృష్టించాడు. అతడు 19 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఘనత సాధించాడు. పంత్ మినహా ప్రపంచంలో ఏ విదేశీ వికెట్ కీపర్ కూడా ఇంగ్లాండ్?లో 1000o పరుగులు సాధించలేదు. అతడి తర్వాత టీమ్ఇండియా మాజీ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ (778 పరుగులు) లిస్ట్?లో రెండో ప్లేస్?లో ఉన్నాడు.

బ్యాటింగ్ చేస్తున్న రిషభ్ పంత్

ఇంగ్లాండ్?లో టెస్టుల్లో అత్యధిక పరుగులు బాదిన విదేశీ వికెట్ కీపర్

రిషభ్ పంత్ (భారత్) - 1018 పరుగులు

ఎమ్ఎస్ ధోనీ (భారత్) - 778 పరుగులు

రాడ్ మార్ష్ ( ఆస్ట్రేలియాకు )- 773 పరుగులు

జాన్ వైట్ (దక్షిణాఫ్రికా)- 684 పరుగులు

ఇయాన్ హీలీ (ఆస్ట్రేలియా)- 624 పరుగులు

**రోహిత్ రికార్డ్ బద్దలు**

ఈ ఇన్నింగ్స్?లో ఒక సిక్స్ బాదాడు. దీంతో టెస్టుల్లో భారత్ నుంచి అత్యధిక సిక్స్?లు బాదిన రెండో బ్యాటర్?గా ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే టీమ్ఇండియా సీనియర్ బ్యాయటర్ రోహిత్ శర్మ రికార్డును పంత్ బ్రేక్ చేశాడు. రోహిత్ తన కెరీర్?లో 88 సిక్స్?లు బాదగా, 89 సిక్స్?లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ లిస్ట్?లో మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ 90 సిక్సర్లతో జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

# మరో ఉదయం మూవీ

## ఘనంగా చైల్డ్ ఆర్టిస్ట్ బేబీ హాన్విక బర్త్ డే.



### చైల్డ్ ఆర్టిస్ట్ బేబీ హాన్విక పుట్టిన రోజు వేడుకలు

**(మరో ఉదయం) :** హైదరాబాద్ లోని వారి నివాసంలో ఘనంగా జరిగాయి. తల్లిదండ్రులు ,బంధుమిత్రులు,శ్రేయోభిలాషుల మధ్య కేక్ కట్ చేసి బర్త్ డే నిర్వహించుకున్నారు. పలువురు హన్విక కు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్





మీడియా వేదికగా సైతం పెద్ద సంఖ్యలో శు భాకాంక్షలు తెలిపారు. రచయిత,దర్శకుడు నాగవెంకట్, కో డైరెక్టర్ సురేందర్,ప్రొడ్యూసర్ , అసోసియేట్ డైరెక్టర్ వీర భోగ వసంత్ లు బేబీ హన్విక కు శు భాకాంక్షలు తెలిపారు.



చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణిస్తున్న హాన్విక

నటనలో రోజు రోజుకు తన ప్రతిభను కనబరుస్తూ ఎంతో పరిణీతి చెందిన ఆర్టిస్ట్ గా ఎదుగుతుంది.షార్ట్ ఫిలిమ్స్ ల్లో మంచి నటనతో అందరిని ఆకట్టుకుంది .దీంతో ఇండిపెండెంట్ మూవీస్, సీరియల్స్ లతో పాటు పలు సినిమాలలో సైతం నటించే అవకాశాన్ని కొద్ది కాలంలోనే తన సొంతం చేసుకుంది.

**తల్లిదండ్రుల ప్రోత్సాహం**

హన్విక కు చిన్నప్పటి నుంచి నటనపై ఉన్న ఆసక్తి నీ గమనించిన తల్లీ దండ్రులు దుగ్గిరెడ్డి వెంకట్ రెడ్డి, దుగ్గిరెడ్డి జానుషాలు తమ కూతురును ఆ దిశగా ప్రోత్సహించడం ప్రారంభించారు.నటనకు సంబంధించి ఎలాంటి అవకాశాలు వచ్చిన హన్విక ను తీసుకొని షూటింగ్ లకు తీసుకెళ్తున్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైన నటనకు తమ కూతురును దూరం చేయడం లేదు. షూటింగ్ సమయాల్లో స్కూల్ కు వెళ్ళడం ఇబ్బందిగా మారిన ట్యూషన్ పెట్టించి ఓ ఓవైపు చదువును, మరో వైపు మాటను బ్యాలెన్స్ చేస్తున్నారు. వెంకట్ రెడ్డి,జానుషాలు.

## టాలీవుడ్ సక్సెస్ ఫుల్ హీరోయి



లిస్ట్ లో సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఉంటుంది. అమ్మడు తెలుగులో చేసిన 3 సినిమాల్లో రెండు సూపర్ హిట్ అయ్యాయి. టాలీవుడ్ సక్సెస్ ఫుల్ హీరోయిన్స్ లిస్ట్ లో సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఉంటుంది. అమ్మడు తెలుగులో చేసిన 3 సినిమాల్లో రెండు సూపర్ హిట్ అయ్యాయి. థర్డ్ సినిమాలో కూడా తన వరకు ఓకే అనిపించుకుంది. ఐతే సినిమా రిజల్ట్ అనేది కమర్షియల్ సక్సెస్ మీద ఆధారపడి ఉంటుంది కాబట్టి మృణాల్ ఠకూర్ ఖాతాలో ఒక ఫ్లాప్ పడినట్టే లెక్క. ప్రస్తుతం అమ్మడు అడివి శేష్ తో డెకాయిట్ సినిమా చేస్తుంది. ఆ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది మృణాల్ ఠాకూర్. - పవన్ కళ్యాణ్ దారి చూపించాడుగా..? తెలుగులో చేస్తూనే బాలీవుడ్ లో ఆఫర్లు కొట్టేస్తుంది మృణాల్. ప్రస్తుతం ఆమె నటించిన సన్నాఫ్ సర్దార్ 2 రిలీజ్ కి రెడీ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో మృణాల్ పెళ్లిపై సంచలన వ్యాఖ్యలు చేసింది. తనకు కూడా త్వరగా పెళ్లి చేసుకోవాలి, పిల్లలని కనాలని ఉందని అన్నారు మృణాల్. తల్లి అవ్వాలని తానెప్పుడూ కలలు కంటానని ఆమె చెప్పింది. ఐతే దానికి మాత్రం అసలు తొందరలేదని షాక్ ఇచ్చింది. ప్రస్తుతం తనస్ దృష్టి అంతా కూడా కెరీర్ మీద ఉందని.. ఇంకా చేయాలా చేయాలనుకుంటున్నా అందుకే పెళ్లి, పిల్లలు విషయాల గురించి ఇప్పుడు అసలు ఆలోచించట్లేదని అంటుంది మృణాల్. దాదాపు పెళ్లిపై హీరోయిన్స్ అంతా చెప్పే ఆన్సర్ ఇదే కదా అనొచ్చు. కానీ మృణాల్ ఠాకూర్ ఇప్పుడప్పుడే స్థిర పడాలనే ఆలోచన లేదు కాబట్టే తాను పెళ్లిని కొన్నాళ్లు దూరం పెడుతున్నా అని అంటుంది. - 'కింగ్‌డమ్'కు ఏపీ ఓకే.. మరి తెలంగాణ? పెళ్లైన హీరోయిన్స్ ఎంతైనా కెరీర్ లో వెనకపడిపోతారు. దానికి చాలామంది హీరోయిన్స్ ని ఎక్సాంపుల్ గా తీసుకుంటాం. ఐతే మృణాల్ కూడా పెళ్లి, పిల్లలు అంటే కెరీర్ కి ఎండ్ కార్డ్ పడినట్టే అని ఫిక్స్ అయ్యింది. అందుకే అలాంటి వాటికి కాస్త దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. మృణాల్ నిర్ణయం ఆమె ఫ్యాన్స్ కి హ్యాపీ నెస్ తెస్తుంది. ఎందుకంటే పెళ్లైతే హీరోయిన్స్ లో మార్పులు రావడమే కాదు సినిమాల్లో చేసే అవకాశం కూడా రాదు. అందుకే పెళ్లి విషయంలో మొత్తం హీరోయిన్స్ అంతా కూడా ఒకటే రాగం పాడతారు. మిగతా వారి సంగతి పక్కన పెడితే మృణాల్ మాత్రం అనుకున్నది సాధించే దాకా పెళ్లి చేసుకునేది లేదని బల్ల గుద్ది మరీ చెబుతుంది. సో ఆమెను వెండితెర మీద ఇలానే చూస్తూనే ఉండిపోవచ్చు.

## ధర్మ పోరాటం.. 'హరి హర వీరమల్లు'పై పవన్ కళ్యాణ్ స్పెషల్ నోట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా.. రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు అందుకుంది. టాలీవుడ్‌లో ఈ ఏడాది అత్యంత హైప్ క్రియేట్ చేసిన చిత్రం 'హరి హర వీరమల్లు'. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా.. రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు అందుకుంది. చారిత్రక నేపథ్యంతో సనాతనధర్మ పోరాటం కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం ఫస్ట్ పార్ట్ 'స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరిట ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ట్రైలర్‌లు, పాటలు, ఈవెంట్‌లు, ప్రమోషన్స్ అన్ని సినిమాపై బజ్ పెంచడంలో టీమ్ విజయం సాధించింది. %- మెగా 157.. రిలీజ్ క్రిస్ మస్ అనుకున్నారా ఏంటి..? ఈ సినిమాకు సంబంధించి ముఖ్యమైన విషయమేంటంటే.. ఇది సాధారణంగా మనం చూసే కమర్షియల్ మాస్ సినిమాకు భిన్నంగా దేశ చరిత్రలోని మరచిపోయిన చీకటి కోణాన్ని చూపిస్తోంది. ముఖ్యంగా మొఘల్ పాలనలో హిందువులు ఎదుర్కొన్న అణచివేతను, ధర్మాన్ని కాపాడేందుకు పోరాడిన నిజమైన



యోధులను ఫోకస్ చేసింది. కథ మొత్తం పవన్ కళ్యాణ్ పోషించిన వీరమల్లు పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఆయన నటన, లుక్, యాక్షన్ ఎప్పటిలానే అదిరిపోయాయనే టాక్ క్రియేట్ అయ్యింది. - పవన్ కళ్యాణ్ దారి చూపించాడుగా..? ఇదిలా ఉండగా, రీసెంట్‌గా పవన్ కళ్యాణ్ తన ట్విటర్‌లో స్పెషల్‌గా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణంగా ఆయన సినిమాల గురించి సోషల్ మీడియాలో పెద్దగా ప్రస్తావించారు. కానీ ఈసారి మాత్రం వీరమల్లు కథ, సినిమాలోని తన పాత్ర, కథ నేపథ్యంను ఎంతో ఇష్టపడి షూటింగ్ చేసినట్లు అర్థమవుతుంది. జిజ్యా పన్ను, మొఘల్ పాలకుడు ఔరంగజేబు హిందువులపై విధించిన ఆపదలు, కోహినూర్ వజ్రం దోపిడీ వంటి చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ, వీరమల్లు సినిమా ఈ అసత్యాలను బయటపెడుతుందని స్పష్టం చేశారు. - 'కింగ్‌డమ్'కు ఏపీ ఓకే.. మరి తెలంగాణ? "మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు హిందువులు తమ విశ్వాసాన్ని ఆచరిస్తున్నందుకు విధించిన శిక్షాత్మక పన్ను అయిన జిజియా పన్ను, అణచివేతకు నిలువెత్తు చిహ్నంగా నిలుస్తుంది, అయినప్పటికీ చరిత్రకారులు చాలా కాలంగా దాని క్రూరత్వాన్ని తగ్గించారు. ఇతిహాసంలో మొఘల్ పాలనలో హిందువుల మీద విధించిన జిజ్యా పన్ను దాడి, అన్యాయానికి ప్రతీక. కానీ చాలామంది చరిత్రకారులు దీన్ని మృదువుగా వివరించడమే జరిగింది. మన సినిమా మాత్రం ఈ దుర్మార్గాన్ని బలంగా బయటపెడుతుంది. దేశ సంపదను, హిందువుల బాధను చూపిస్తూ.. ధర్మాన్ని కాపాడిన గొప్ప యోధుల వీరత్వాన్ని శ్రద్ధాపూర్వకంగా స్మరిస్తుంది" అంటూ పవన్ కళ్యాణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. సూపర్ స్టార్ ఒకే చెప్పినా డైరెక్టర్ నో అనేసాడు! ఈ ట్వీట్ చూస్తే, పవన్ ఈ సినిమాను ఒక కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా కాకుండా.. తన నిజమైన సనాతన, జీవనవిధానాన్ని ప్రతిబింబించే కథగా భావించినట్టు స్పష్టంగా తెలుస్తోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com